వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 18, ఏప్రిల్ 2026 16 పేజీలు

# ప్రమాదాల నివారణపై.. ఫోకస్

**ప్రమాదాల నివారణ కమిటీల ఏర్పాటు**

**ప్రమాదాలకు దారితీస్తున్న అతివేగం, నిర్లక్ష్యం**

**హెల్మెట్ ధరించాలంటున్న పోలీసులు**

**మూల మలుపుల వద్ద జాగ్రత్తలు పాటించాలి**

**అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండడంతో నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కూడా చేయిస్తున్నారు. జరుగుతున్న ప్రమాదాలు అందరిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. పది కాలాలపాటు బతకాల్సిన వారు అనుకోని రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మృత్యువాత పడుతున్నారు. కొందరు తీవ్ర గాయాల పాలై వికలాంగులుగా మారుతున్నారు. దీంతో పరిస్థితులను గమనిస్తున్న పోలీస్ శాఖ ప్రమాదాల నివారణ పై దృష్టి సారించింది.



రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ ప్రమాదాల సంఖ్యను తగ్గిస్తున్నారు. అయినప్పటికీ మానవ తప్పిదాల కారణంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు. వాటిని పాటించకపోతే ప్రమాదాల నుండి బయటపడటం కష్టమని చెప్తున్నప్పటికీ



2 లో..




## భాజపా ఎంపీ వ్యాఖ్యలను నిరసిస్తూ ఎంపీ కడియం కావ్య ధర్నా




8వ పేజీలో...

హన్మకొండ టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త, భాజపా ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చిన వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ మకర ద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు ప్లాకార్డులను ప్రదర్శిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



16 లో..

## ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. సభకు భారీ సంఖ్యలో జనం వచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

-క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ...

సభా ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ రాహుల్ శర్మ వేదిక నిర్మాణం, ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా గ్యాలరీల విభజన వంటి అంశాలను స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్యంగా సభా వేదిక వద్ద విద్యుత్ సరఫరా మరియు లైటింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యుత్ శాఖ అధికారులకు మరియు ఈవెంట్ ఇన్చార్జిలకు సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సభకు వచ్చే వారికి తాగునీరు

## ప్రమాదాల నివారణపై ఫోకస్

### మొదటి పేజీ తరువాయి..

ప్రజలు పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సీసీ కెమెరాలను కూడా పట్టణాల్లో, గ్రామాల్లో ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు కూడా ముందుకు వచ్చి సహకరిస్తుం డడంతో పట్టణాల్లో, గ్రామాల్లో కెమెరాలు ఏర్పాటు చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రమాదాల నివారణ పై పోలీస్ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్య పరుస్తున్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అతివేగం, నిర్లక్ష్య పనికిరాదని చెబుతున్నారు, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మూలమలుపుల వద్ద జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ వాహ నాలను నడపవద్దని, రాంగ్ రూట్లో ప్రయాణం చేయవద్దని, పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతులు ఎక్కువ శాతం మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నారు. హెల్మెట్ ధరిస్తే ఎక్కువ శాతం మేరకు ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు. కొందరు హెల్మెట్ పెట్టుకున్న ప్పటికీ క్లిప్పులు సక్రమంగా పెట్టకపోవడంతో ప్రమాదం జరిగినప్పుడు గాయాల పాలవుతు న్నారు.ఎక్కువగా బైక్ పై ప్రయాణించిన వారే మృత్యువాత పడ్డట్లు పోలీసు గణాంకాలు తెలుపుతున్నాయి. నిత్యం పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. హెల్మెట్ ధరించక పోయినా, వాహనాల ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోయినా,

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఫైన్ విధిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు కూడా నమోదు చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ వాహనాలు నడుపుతూ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తూ పోలీస్ శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## రేపు పువ్వాడ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

సుదీర్ఘకాలం అనారోగ్యంతో ఇబ్బంది పడి ప్రజల్లోకి వెళ్లలేక పోయిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూర్తిస్థాయి ఆరోగ్యంతో ప్రజా క్షేత్రంలోకి అడుగిడుతున్నారు. 2023 ఎన్నికల్లో ఓటమి చెందిన తరువాత ఖమ్మం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు అనేక ఎదురు దెబ్బలు తగిలాయి. ఒక వైపు అనారోగ్యానికి గురికావడం, మరోవైపు తను నమ్ముకున్న నాయకులు పార్టీని వీడటం పువ్వాడ అజయ్‌ను కుంగదీసింది. ఈ పరిణామాలతో ఢీలా చెందిన ఆయన కొంత కాలంగా ప్రజల్లోకి రాలేకపోయాడు. ఈ దరిమిలా పూర్తి స్థాయి ఆరోగ్యంగా తిరిగి కోలుకోవడంతో వారం రోజు క్రితం ఖమ్మంలో కార్యకర్తల సమావేశాన్ని ఏరానస్పటు చేసి తన ఆరోగ్యంపై ప్రజలకు క్లారిటీ ఇవ్వడం జరిగింది. తనను అనారోగ్యానికి గురి చేసిన కణాలపై తాను విజయం సాధించానని కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టిన అవినీతి కణాలను పారద్రోలడమే లక్ష్యంగా తాను పరిచేస్తానని ఇక ముందు అందరికి అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఖమ్మం నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి గత వైభవాన్ని తీసుకువచ్చే లక్ష్యంతో కార్యచరణను సిద్ధం చేశాడు. గతంలో నాయకుల మధ్య విభేదాలు ఉండటం, వారి మధ్య సఖ్యత లేకపోవడంతో పార్టీకి జరిగిన నష్టాన్ని గుర్తించిన పువ్వాడ ఇక ముందు అలా జరగకుండా ఉండేందుకు నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు.

# పేట మున్సిపాలిటీ "తప్పులో" కాలేసిందా !?

తాజా సంత వేలం చట్టానికి విరుద్ధమేనా

"టివిసి" ఏర్పాటు కాకుండా ఫీజులెలా వసూల్ చేస్తారు

ఇలాంటి విధానం చెల్లదన్న సుప్రీంకోర్ట్

మహారాష్ట్ర ఏక్తా కేసు ని అధ్యయనం చేయండి

జిఓ 89 ని ఎలా విస్మరించారు

సర్వే..సర్టిఫికెట్.. ప్రక్రియ అనివార్యం

ప్రైవేటు వ్యక్తుల కలెక్షన్లు చెల్లనేరవు

ముంజెలమ్ముకునే వారూ కమిటీలో సభ్యులేనా

అప్పుడే ఐస్‌క్రీం వ్యాపారుల విజ్ఞప్తులు

ఇరకాటంలో చిక్కుకున్న కాంట్రాక్టర్

లక్షలు చెల్లించాలి నా సంగతేంటంటూ ఆందోళన

వ్యాపార గుర్తింపు లేకున్నా వేలం వేయిచ్చన్న కమిషనర్






**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

సంత వేలం ప్రక్రియలో అశ్వారావుపేట మున్సిపాలిటీ "తప్పులో" కాలేసిందా అంటే..,రోడ్లమీద చిరు వ్యాపారుల సంక్షేమానికి అటు ప్రభుత్వాలూ.,ఇటు న్యాయస్థానాలూ.,జారీ చేసిన అనేక మార్గదర్శకాలు, విధి విధానాలను అధ్యయనం చేసినప్పుడు.,ఈ పంక్తి ఆరంభంలో వాడిన పదం నిజమే అవుతుంది. నిజంగా వీళ్ళు దీనికి సంబంధించి పొరబడ్డారనే చెప్పాలి. ఈ పొరపాటు ఎంత అనర్థం తెచ్చిందో., గరిష్ఠంగా ఏడాది కాలానికి రూ.9లక్షలకు పైగా పాటపాడిన ఓ కాంట్రాక్టర్ గోడు వింటే తెలుస్తుంది. అలా ఆక్షన్ దక్కించుకున్నాడో లేదో.,నిముషం ఆలస్యం చేయకుండా కలెక్షన్‌కి ఊరంతా పరుగులు పెట్టాడు. "తాటి ముంజెలు" "ఐస్‌క్రీం బళ్ళు" ఇలాటి అనేక బతకలేక బతుకుతున్న అభాగ్యుల వెంట పడి రోజువారీ కలెక్షన్ రశీదులు చింపి వారి ఆదాయాన్ని చింపేస్తున్నాడు. మీరిలానే రోజూ నాకు ఫీజులు చెల్లించాలని హుకుం జారీ చేశాడు. ఇందులో ఇతని తప్పు ఎంత మాత్రం కనిపించడం లేదు. అలా అని మున్సిపాలిటీ ఆదాయమూ తప్పనిసరే. దానికోసమే స్థానిక సంస్థలు ఈవిధంగా "మార్కెట్ వేలం" విధానాన్ని అమలు చేస్తాయి. ఇది దేశవ్యాప్త సాంప్రదాయమే. ఈ సాంప్రదాయంలో తప్పులేకున్నా.,మున్సిపాలిటీ తీసుకున్న అమలు విధానమే ఇప్పుడు వివాదాలకూ సమస్యలకూ దారితీసింది. వేలం ప్రక్రియ చట్టపరిధిలో ఉన్నట్లు కనిపించకపోవడంతో లక్షలకు పాడుకున్న వారేమైనా ఇబ్బందులు పడతారా అనేది ఇప్పుడు మున్సిపల్ పరిధిలోని ప్రజలంతా చర్చించుకుంటున్నారు.

**అసలు చట్టం చెబుతున్నదేమిటి**

మున్సిపాలిటీ ప్రధాన స్థానాల్లో లేదా పట్టణ ప్రాంతాల్లో అనేక రకాల చిరు వ్యాపారుల (రోడ్ సైడ్ వెండర్స్) కు ప్రభుత్వాలు అనేక హక్కుల్ని ఇచ్చాయి. తెలంగాణా స్ట్రీట్ వెండర్స్(ప్రొటక్షన్ ఆఫ్ లైవ్లీహుడ్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్) రూల్స్ 2020 (సెంట్రల్ స్ట్రీట్ వెండర్ ఏక్ట్ 2014 కి అనుబంధంగా) ఫ్రేమ్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) ద్వారా జాతీయ స్థాయిలో వీధి వ్యాపారుల ప్రాథమిక హక్కుల కోసం పార్లమెంట్ 2009లో ప్రత్యేక బిల్లుని ఆమోదించిన నేపథ్యంలో పై చట్టాలు రూపొందించబడ్డాయి. ఇక్కడే జాగ్రత్తగా దృష్టి పెట్టాలి. ఏదయితే స్ట్రీట్ వెండర్స్ ఏక్ట్ 2014 ఉందో దాన్లో ఎలాంటి విధివిధానాలుపొందుపరిచారోఇప్పుడు తెలుసుకుందాం.

**"టివిసి" ఏర్పాటు అనివార్యం**

"టివిసి" అంటే "టౌన్ వెండర్స్ కమిటీ". పైన ప్రస్తావించిన సమస్త చట్టాల తుది లక్ష్యమే ఇది. తెలంగాణా ప్రభుత్వ జిఓ నెంబర్: 89/తేదీ: 10.06.2020 ఆఫ్ టిఎస్ మున్సిపల్ ఎడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ఈ ఉత్తర్వుల్లో., సెంట్రల్ ఏక్ట్ 7 ఆఫ్ 2014 అందించిన నిబంధనలకనుగుణంగా "టివిసి" ఎంపికని ఎలా జరపాలో ఆ జిఓ స్పష్టంగా చెప్పింది. ఎవరెవరు కమిటీ సభ్యులుగా ఉండాలి, ఛైర్మెన్ ఎవరు, అసలు మున్సిపల్ పరిధిలో ఎన్నిరకాల స్ట్రీట్ వెండర్స్ ఉంటారు, ఎవరికి ఎంత ఫీజు విధించాలి, చట్టం వారికిచ్చిన ప్రాథమిక హక్కుల్ని ఎలా కాపాడాలి.., ఇలా ఇందులో బోలెడంత వ్యవహారముంది. పైగా ఈవిధంగా ఏర్పడే "టివిసి" ప్రత్యేక శాస్త్రీయ పద్ధతి ద్వారా సర్వే జరిపి వ్యాపారిని గుర్తించడంతో పాటు.,వారి కి సర్టిఫికెట్లు కూడా జారీ చేయాల్సి ఉంటుంది. ఈ అధికారిక తంతు పూర్తయితేనే తప్ప.,మున్సిపాలిటీ పరిధిలోని రోడ్‌సైడ్‌వెండర్స్ నుంచి ఫీజులు వసూలు చేసే ప్రక్రియని మొదలెట్టకూడదు. ఇది చట్ట విరుద్ధం.

**ప్రైవేటు వ్యక్తులు కలెక్షన్లు చేయరాదు : సుప్రీం తీర్పు**

మహారాష్ట్ర ఏక్తాహాకర్స్ యునియన్ వర్సెస్ ముంబై గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కేసులో భారత అత్యున్నత న్యాయస్థానం ఇదే అంశానికి సంబంధించి కీలక నిబంధనలు విధించింది. మున్సిపల్ పరిధిలో విధిగా అధికారికంగా "టివిసి" ఎంపిక జరగాలి. ఆ కమిటీ ద్వారా మాత్రమే తమ పట్టణ పరిధిలోని స్ట్రీట్ వెండర్స్ సర్వే జరిపి, వారికి గుర్తింపు కార్డులు లేదా సర్టిఫికెట్లు ఇచ్చాక మాత్రమే.,వేలం ప్రక్రియ జరపాలని, ఇలా కాకుండా ఆక్షన్ పెడితే అది చట్టవిరుద్ధమని, అసలు చెల్లదని ఈ తీర్పులో చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపాలిటీతో సంబంధం లేని ఏ ప్రైవేటు వ్యక్తి కూడా కలెక్షన్లు చేయకూడదని షరతు విధించారు. ఫీజు నిర్ధారణాధికారం కమిషనర్‌ది కాదని., టివిసి వైయుక్తిక నిర్ణయమని చట్టంలో స్పష్టం చేశారు. ఇలాంటి తీర్పులెన్నో కుప్పలు తెప్పలున్నాయి

**"టివిసి" లేకుండానే అశ్వారావుపేటలో వేలం**

పైన చెప్పుకున్న రూల్స్ ప్రకారమైతే టివిసి తర్వాతే ఆక్షన్ (సంత వేలం) ప్రక్రియ జరగాలి. కానీ అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ మాత్రం నెంబర్: 107/ఎస్‌పిటి/ఆక్షన్/2026 తేది: 10.04.2026 ద్వారా డైలీ మార్కెట్ మార్కెట్ గదుల వేలం పూర్తి చేసేశారు. సరే ఈ నోటిఫికేషన్లోని తత్తిమా అంశాలు టివిసికి సంబంధం లేకున్నా.,రోడ్‌సైడ్ వెండర్స్ విషయానికొచ్చేసరికి మాత్రం ఖచ్చితంగా పైన పేర్కొన్న చట్టపరిధిలోనే జరగాలి. కాబట్టి ఆక్షన్ నుంచి ఒక్క రోడ్‌సైడ్ వెండర్స్ అంశాన్ని వేరువేసి ఉంటే బాగుండేదేమో. కానీ దీని విషయంలో కూడా కమిషనర్ చెప్పింది వేరేలా ఉంది. టివిసి ఏర్పాటు లేకున్నా రోడ సైడ్ వెండర్స్ నుంచి ఫీజులు వసూలు చేయవచ్చని., మెప్మా వారు త్వరలో సర్వే ప్రక్రియ మొదలెడతారని చెప్పారు. అంటే టివిసి ఎంపిక జరగలేదని ఆయన మాటల్లోనే అవగతమవుతున్నది. ఐతే ఇప్పటికిప్పుడు వచ్చిన కాంగారేమీ లేదు. త్వరలో ఆ కమిటీని నియమించుకున్నాక ఎలాగూ వేలం వేయడం తప్పదు కదా. ఐతే ఇక్కడొక ఆసక్తికర స్థితిని గమనించాలి. టివిసి ఎంపిక కాకుండా ఏ మున్సిపాలిటీ అయినా రోడ్‌సైడ్ వెండర్స్ నుంచి ఫీజులు వసూలు చేసే కార్యక్రమం మొదలెడితే ఆయా రాష్ట్రాల కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలోని "గ్రీవెన్స్ రిడ్రీసల్ కమిటీ" కి బాధితులెవరైనా ఫిర్యాదు చేయవచ్చని అధికారికంగానే సూచనలున్నాయి. అందువల్ల జానెడు పొట్టకోసం పగలంతా ఎండలో దుమ్ములో నానా తంటాలు పడుతూ.,కిలో బియ్యానికే ఆదాయం దక్కని అభాగ్యులెవరైనా "కదుపుమండి" ఫిర్యాదు చేస్తే.,పాట పాడుకున్న కాంట్రాక్టర్ ఏమైపోతాడో ఆలోచించాలి. వాళ్ళదీ కష్టమేకదా. ఇప్పటికే తాటి ముంజెలమ్ముకునే ఓ పేద దగ్గర రూ.50 రుసుము చింపితే అతని కళ్లు చెమ్మగిల్లాయి. మరోచోట "ఐస్‌క్రీం" బండి నడుపుకునే చిరు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేశారు. పగలంతా కష్టపడితే తమకు వచ్చే ఆదాయం చాలా స్వల్పమని.,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జూపల్లి రమేష్ పేదల పక్షాన పనిచేసే మనసున్న మనిషైనందున.,తమలాంటి వారి ఇబ్బందులను కూడా పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి



దుగ్గొండి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఉద్యోగులకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ముస్కు సమ్మక్కకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పొగుకు అచ్చయ్య టీఎస్ యూటీఎఫ్ మండల శాఖాధ్యక్షుడు నాంపెల్లి రాజయ్య డీటీఎఫ్ మండల శాఖాధ్యక్షుడు రావుల దేవేందర్, టీపీయూఎస్ మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణతో మాట్లాడుతూ జూన్ 2వ తేది నాటికి పీఆర్సీ అమలు పరచాలన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, ప్రకటిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమలు చేస్తూ ఉద్యోగులందరికి హెల్త్ కార్డు జారీ చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలన్నారు. 2004 సెప్టెంబర్ 1వ తేదికి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులతో పాటుగా డీఏలను విడుదల చేయాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు, చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి వీరన్న, టిఎస్‌యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వేముల మహేష్, శ్యామ్‌ప్రసాద్, సతీష్‌కుమార్, ఎలుగొండ రామస్వామి, కృష్ణమూర్తి, కాలిదాసు, రఘు, రాజు, రఘుపతి, శ్రీనివాస్, ఉమారాణి, సునిత, మధు, జుమ్మిలాల్, ఎస్‌కె అహ్మద్ ౹లు పాల్గొన్నారు.

# విలీనం చేయకుంటే సమ్మె చేస్తాం

## -నర్సంపేట డిపో జేఏసీ



నర్సంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుంటే ఈనెల 22 నుండి యధావిధిగా సమ్మె జరుగుతుందని ఆర్టీసీ నర్సంపేట డిపో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రకటించింది. సమ్మె సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ వరంగల్ రీజియన్ జేఏసీ నాయకులు పాల్గొనగా శుక్రవారం జేఏసీ బ్యానర్ చేతబూని డిపో ప్రధాన ద్వారం వద్ద ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. 2021, 2025 రెండు పీఆర్సీలను వెంటనే ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట డిపో జేఏసీ ముఖ్య నాయకుడు గొలనకొండ వేణు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నామని ఆయన అన్నారు. గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, 90 శాతం పూర్తయిన ఆర్టీసీ ప్రభుత్వ విలీనాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అపాయింటెడ్ డేట్ ఎందుకు ప్రకటించడం లేదోనని ఆయన ప్రశ్నించారు. 28 నెలలు దాటినా కూడా ఆర్టీసీ కార్మికుల సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని వేణు అన్నారు. కాంగ్రెస్ ఎజెండాలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కార్మిక సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని వేణు ప్రశ్నించారు. సమ్మె చేయాలనే ఉద్దేశం కార్మికులకు లేదని, సమ్మె నివారించ వలసిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ శ్రీనివాస్, ఒరుగంటి కొమ్మాలు, శంకరయ్య, ఏడీసీలు రఘువీర్, ఆకుల స్వామి, మంచిక మల్లికార్జున్, బొడిగె రాజు, బత్తుల శ్రీనివాస్, వేమునూరి గణేష్, బూర ప్రవీణ్ కుమార్, మంద రాజు, శ్రీలత, రాజేశ్వరి, సాంబయ్య, చారీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులపై సర్పంచ్‌లకు అవగాహన





దుగ్గొండి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

15వ ఆర్థిక సంఘం నిధులపై సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎల్‌పివో రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ 2023-24, 24-25 నిధులను ఎలా ఖర్చుపెట్టాలి నార్మ్స్ ప్రకారం చేయాలని సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు గైడ్‌లైన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, సర్పంచ్‌లు పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు, మారేడుగొండ శ్రీమాలతి రాజేశ్వరచారి, పంచాయతీ కార్యదర్శులు యాదలక్ష్మి, ఎస్‌కే యాస్మిన్, కావ్య, వాణి, కొండాయిల్‌రెడ్డి, పైనాల రాజు, నూనె వేణుప్రసాద్, అనిల్‌కుమార్, సంతోష్‌కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పట్టా పొందిన నరహరి

నర్సంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపల్లి గ్రామంలోని చక్రంతండాకు చెందిన అజ్మీర నరహరి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డి పట్టాను పొందాడు. ప్రొ, కామాక్షి మార్గదర్శకాలతో డీఫ్ లెరిననంగ్ విధానాలను ఉపోగించి ప్రొడక్ట్ రివ్యూల ఆధారంగా భావ విశ్లేషణ అనే అంశంపై ఆయన పరిశోదన నిర్వహించాడు. దీంతో తండా వాసులు, స్నేహితులు అతన్ని అభినందించారు.

## 23 వరకు మార్కెట్‌కు మక్కలు తీసుకురావద్దు

నెక్కొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

నెక్కొండ మార్కెట్ యార్డ్‌ని సందర్శించి మక్కలు ఎండ బెట్టడానికి స్థలంలేనందున రైతు సోదరులు ఈనెల 23వ తేదీ వరకు నెక్కొండ మార్కెట్ యార్డ్ కీ మక్కలు తీసుకొని రావద్దు తిరిగి 24 నుండి మళ్ళీ రైతులు తమ మక్కలను యదావిధి గా మార్కెట్ కీ తీసుకురావాలని మారెనకట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి తెలిపారు.

## పౌష్టికాహారం అందుతేనే బాలల సంపూర్ణ ఆరోగ్యం

నల్లబెల్లి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



బాల బాలికలకు పౌష్టికాహారం అందితేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతారని మండలంలోని కన్నరావుపేట సర్పంచ్ పల్నాటి మూర్తి పేర్కొన్నారు. కన్నారావుపేట గ్రామంలో పోషణ్ బట్వాడా కార్యక్రమం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత అధ్యక్షతన శుక్రవారం జరిగింది సర్పంచ్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు అంగన్వాడీ టీచర్లు ఆయాలు కర్తవ్యం నిర్వహణలో సమయపాలన పాటించాలని కోరారు. ప్రతి బాల బాలికకు అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ బాలల ఎదుగుదలకు సహకరించాల న్నారు. సీనియర్ ఆయా భాగ్యలక్ష్మి ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాసేవకులు



నర్సంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

అధికారులు, ఉద్యోగులు ప్రజా సేవకులని జిల్లా సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ దేశంలో బంట్రోతు నుండి రాష్ట్రపతి వరకు అందరూ ప్రభుత్వ అధికారులు ప్రజలు కట్టిన పన్నుల డబ్బులతో జీతం తీసుకుని ప్రజలకు సేవకులుగా మాత్రమే ఉంటామని విధులు నిర్వర్తిస్తున్నారు. ఆ విషయాన్ని మరిచిపోయి పనుల కోసం వచ్చే పౌరులను, వ్యవసాయం చేసి మనందరికీ ఆహారాన్ని పండిస్తున్న రైతులను కూడా కొందరు అధికారులు హీనంగా చూస్తున్నారన్నారు. దయచేసి ప్రజలందరినీ గౌరవిస్తూ ప్రజలకు పనులు చేయాలని కోరుతున్నామన్నారు. అలాగే ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులు గ్రాంట్లు ఖర్చు చేసిన విధానం మొత్తం వివరంగా నోటీసు బోర్డుపై అన్ని ప్రభుత్వ కార్యాలయంలో డిస్ప్లే చేయాలని రాజకీయాలకు, అవినీతికి ఆస్కారం లేకుండా సేవలందించాలని కోరుతున్నామన్నారు.

# నేరాలు-దారుణాలు

## పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల సాధనకై గళమెత్తిన ఉద్యోగులు



చెన్నారావుపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న న్యాయపరమైన డిమాండ్లు హక్కుల సాధన కోసం ఉద్యోగులంతా గలమెత్తారు. ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండలంలోని ఉపాధ్యాయులు రెవిన్యూ, పంచాయతీరాజ్ వివిధ శాఖల ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యాలయాలు పాఠశాలల వద్ద ప్లేకార్డులు చేబూని నిరసన కొనసాగించారు. ముఖ్యంగా గడువు ముగిసిన పీఆర్‌సి రిపోర్టు ఇంకా ఇవ్వడం లేదని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఉద్యోగులు పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరి చేయాలని అలాగే సీపీఎస్ బదులు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ నిరసన దశల వారిగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు సురేందర్‌గౌడ్, బానోతు వెంకన్న, ఆంగోతు భద్రయ్య, ఉమాశంకర్, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, నరేందర్, శ్రీనివాస్, గురుమూర్తి, కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వికాస్, ఎంఈవో పాపమ్మ, వెంకటేశ్వర్లు, బిక్షపతి, అవినాష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అధికారులకు ఘనసన్మానం



చెన్నారావుపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు అధికారులకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. చెన్నారావుపేట ఆశా జ్యోతి మండల సమాఖ్య జిల్లాలోనే ఆదర్శంగా నిలిచి రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచింది. మహిళా దినోత్సవం సందర్భంగా ఇటీవల రాష్ట్ర స్థాయిలో సెర్ప సీఈవో చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ముఖ్యంగా స్త్రీనిధి ద్వారా అత్యధికంగా డిస్పర్మెంట్ ఎన్‌పిఏ లేకుండా వంద శాతం రివ్యామెంట్ చేపట్టింది. ముఖ్యంగా ఇందులో ఉప్పరపల్లి క్రస్లర్ ప్రత్యేకంగా నిలిచింది. దీంతో జిల్లా పీడీ, ఏపీడీ, డీపీఎంల సహకారంతో మండల స్థాయిలోని ఏపీఎం, పీపీలు, వీవోఏలు తమవంతు కృషి చేశారు. కాగా ఇందుకు గాను సహకరించి ప్రోత్సహించిన ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ మోహన్‌కాంత్, ఫీల్డ్ ఆఫీసర్ కట్టస్వామి, స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిలక్, సమాఖ్య కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి కవిత, సీసీలు కట్టయ్య, బాబు, మాణిక్యం, సుజాత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన కల్పించిన ఎస్ఐ

దుగ్గొండి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించే సీపీఆర్ విధానంపై స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అవగాహన కల్పించారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్, అలైవ్ కార్యక్రమంలో సీపీఆర్‌పై అవగాహన నిర్వహించారు. గుండెపోటు వచ్చినప్పుడు అందుబాటులో ఎవరు లేని సమయంలో సీపీఆర్ ఎలా చేయాలి రెండుచేతులతో చాతిపై పెట్టి బాగా ఒత్తాలన్నారు. అందుబాటులో ఆసుపత్రి లేనప్పుడు సీపార్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి నర్సింగరావు, పైలెట్ బిక్షపతి, స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, పోలీసులు శ్రీనివాస్, రంజిత్‌కుమార్, వైద్య సిబ్బంది, సిహెచ్‌వో సలోమి, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి, కుసుంబ బాబురావు, బాబు తదితరులు పాల్గొన్నారు.




# కాటారంలో మిన్నంటిన ఉద్యోగుల నిరసన

**-నల్లబ్యాడ్జీలతో వినూతన్న ప్రదర్శన...!**

**-డిమాండ్లు నెరవేర్చకుంటే**

**పోరాటం ఉధృతం చేస్తాం**

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త


నినాదిస్తున్న ఉపాధ్యాయులు

టీజీఈ జేఏసీ రాష్ట్ర కార్యవర్గం తలపెట్టిన నలుపు బ్యాడ్జ్ ఆందోళనలో ఉద్యోగులు, ఫెన్షనర్లు ప్రధాన డిమాండ్లకు స్థానిక తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జ్‌గా ఉన్న వారికి వినతి పత్రాన్ని సమర్పించారు. జూన్ 2 లోపు పీఆర్‌సీ ప్రకటించి ఉద్యోగులకు సంబంధించిన చట్టపరమైన పే రివ్యూ కమీషన్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఫెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని, అన్ని ఆలస్యాలైన బిల్లులను తక్షణమే స్థిరీకరించాలన్నారు. హెల్త్ కార్డులు వెంటనే ఇష్యూ చేసి ఫెన్షనర్లు, ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను త్వరగా అందించాలన్నారు. కొత్త ఫెన్షన్ విధానం(సీపీఎస్)ను రద్దు చేసి, పాత ఫెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ముకులోత్ పరంసింగ్, బెజగం సతీష్ కుమార్, హట్కర్ రమేష్ నాయక్, పీర్ల మోహన్ రావు, రేపాల వేణు గోపాల్, మేడవేని పరమేశ్వర్, టీయుపీఎస్ సంఘ బాధ్యులు సోమ సురేష్, పాండ్య రాజు, స్వరూప, టీపీఆర్‌టీయు సంఘ బాధ్యులు లక్ష్మి, టీపీటీఎఫ్ గండు రాజబాబు, ఎస్‌జీటీయు క్యాడర్ కృష్ణ ప్రసాద్, యుగేంధర్, సురేష్‌లతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సీఎం బహిరంగ సభ ఏర్పాట్లు..!

**-నస్తూర్‌పల్లిలో పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు**

**-లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశం**

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త


ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఎల్‌పీఓ, ట్రాన్స్‌కో డిఈఈ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు శుక్రవారం వివిధ శాఖల అధికారులు సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ఏరియాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభకు భారీ సంఖ్యలో జనసమీకరణ జరిగే అవకాశం ఉండటంతో, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలంలో లైటింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. రాత్రి సమయంలోనూ పనులు సాఫీగా సాగేలా, భద్రతా కారణాల దృష్ట్యా పార్కింగ్ ఏరియా అంతటా హైమాస్ట్ లైట్లు, ఇతర విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడిన అధికారులు గడువులోగా నాణ్యతతో కూడిన విద్యుత్ పనులను పూర్తి చేయాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిఎల్‌పిఓ మల్లికార్జున్ రెడ్డి, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ నాగరాజు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుండి కాటారంలో జనగణన-2027 శిక్షణ తరగతులు

**-తొలి విడతలో 37 మంది ఎన్యూమరేట్లు,**

**6 మంది సూపర్‌వైజర్‌లకు శిక్షణ**

**-మూడు రోజుల పాటు నిర్వహించనున్న**

**రెవెన్యూ యంత్రాంగం**

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న 'జనగణన-2027' ప్రక్రియకు కాటారం మండలంలో ముందస్తు ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా ఇండ్ల గణన(హౌస్ లిస్టింగ్ పారేషన్) కోసం నియమించబడిన సిబ్బందికి మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నేటి నుండి నిర్వహించనున్నట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇట్టి శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. మొత్తం 37 మంది ఎన్యూమరేటర్లు మరియు 6 మంది సూపర్‌వైజర్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నేటి నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మధ్యలో వచ్చే సెలవు దినాలను మినహాయించి, మొత్తం మూడు రోజుల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. గణన సమయంలో పాటించాల్సి న నిబంధనలు, ఇండ్ల జాబితాను నమోదు చేసే విధానంపై సిబ్బందికి పూర్తిస్థాయిలో నమోదు చేసే విధానంపై సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణకు ఎంపికైన సిబ్బంది అందరూ నిర్ణీత సమయానికి హాజరుకావాలని తహశీల్దార్ నాగరాజు ఆదేశించారు.

## చింతకానిలో భూసేకరణపై గ్రామసభ

**-చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల తవ్వకానికి సన్నాహాలు**

**-కాలువల కోసం 17 ఎకరాల 10 గుంటల సేకరణ**

**-పాల్గొన్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, బాధిత రైతులు**

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త


మాట్లాడుతున్న డీటీ రామ్మోహన్

చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా పోలారం సిస్టర్న్ కింద ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీలు మరియు మైనర్ కాలువల తవ్వకం కోసం చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు.

-భూముల వివరాలు వెల్లడి...

చింతకాని గ్రామానికి చెందిన సుమారు 17 ఎకరాల 10 గుంటల భూమిని ఈ ప్రాజెక్టు కోసం సేకరించాల్సి ఉందని అధికారులు ఈ సందర్భంగా ప్రకటించారు. భూములు కోల్పోయే రైతుల పేర్లు, వారికి సంబంధించిన సర్వే నంబర్లు మరియు విస్తీర్ణ వివరాలను సభలో స్పష్టంగా వివరించారు.

-పరిహారంపై చర్చ...

భూసేకరణ వల్ల నష్టపోయే రైతులకు ప్రభుత్వం నుండి అందే పరిహారం, పునరావాస ప్యాకేజీ మరియు ఇతర ప్రయోజనాలపై అధికారులు రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, చట్ట ప్రకారం న్యాయమైన పరిహారం అందుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాటారం నాయబ్ తహశీల్దార్ మార్క రామ్మోహన్, భూసేకరణ విభాగం స్పెషల్ నాయబ్ తహశీల్దార్ కృష్ణతో పాటు భూసేకరణ కార్యాలయ సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్వేయర్లు, చింతకాని సర్పంచ్ రేవెల్లి పద్మ, ఉప సర్పంచ్ కాటారపు రాకేష్, వార్డు సభ్యులు, భూములు కోల్పోయే రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై మోహన్ శర్మ వార్నింగ్..!?

మహదేవపూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ అవధాని మోహన్ శర్మ బిఆర్ఎస్ నాయకులపై తీవ్రంగా ప్రకటనలో వ్యాఖ్యనించారు. ప్రకటనలో పేర్కొన్న ప్రకారం..మోహన్ శర్మ తన భార్య 18 సంవత్సరాల క్యాన్సర్, డయాలసిస్‌తో పోరాడి చనిపోయిందని వివరించారు. తన వెంబడి ఉన్న వ్యక్తులు కూడా ఎవరో తెలియకుండా, సహజీవనం చేసునతన్నారని బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015లో భద్రాచలం పాపికొండల్లో తీసుకున్న పాత ఫోటోలను చూపించి వ్యభిచారి అని అపవాదించారని చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తే సంసారం, తాను చేస్తే వ్యభిచారమని మోహన్ శర్మ ఆరోపించారు. 2015లోనే తన ప్రస్తుత సహజీవన వ్యక్తితో ఉన్నానని, కాళేశ్వర దేవస్థాన ఛైర్మన్ పదవి ఇచ్చినా వారు మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మా నాయకుని సత్తా తెలియక అతి తెలివిగా మాట్లాడుతున్నారని, పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వద్దని హితవు పలికారు.

## ప్రభుత్వ వైఖరిపై ఉద్యోగుల గర్జన

**-కాటారంలో నల్లబ్యాడ్జీలతో నిరసన**

**-హక్కుల సాధనకై రోడ్డెక్కిన పంచాయతీరాజ్, జేఏసీ ఉద్యోగులు**

**-పిఆర్సీ, డీఏ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్**

కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త


నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు ఉద్యోగ జేఏసీ పిలుపు మేరకు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. శుక్రవారం మధ్యాహ్నం కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ..సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం వద్ద పేరుకుపోయిన వివిధ పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. ప్రధానంగా పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్తులో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలని, లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విధి నిర్వహణకు అంతరాయం కలగకుండా, భోజన విరామ సమయంలోనే ఈ నిరసన చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వార్త పత్రిక కథనానికి స్పందన

బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 17.

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామంలో గల ఎంపియుపియస్ రంగాపురం పాఠశాల పంతుళ్లు సమయానికి రారు అనే శీర్షికతో వార్త దిన పత్రికలో గురువారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు.శుక్రవారం కాంప్లెక్స్ హెచ్ఎం ధనుంజయ రంగపురం ఎంపీయూపీఎస్ పాఠశాలను సందర్శించారు.జగ్గుతాండ సర్పంచ్ జయంతి వెంకట కృష్ణ,పంచాయతీ కార్యదర్శి కూడా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించలేదని అనే విషయంపై విచారణ జరిపారు.వార్త తెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్తా కథనం గురించి విచారించి ఉపాధ్యాయుల నుంచి వివరణ తీసుకున్నట్లు విచారణ అధికారి ఎం.ధనుంజయ తెలిపారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ధాన్యం కొనలేని చేతగాని ప్రభుత్వం

**- పదిరోజులుగా పడిగాపులు ఎందుకు..?**
**- ధాన్యం తడిస్తే నష్టం ప్రభుత్వమే భరించాలి**
**- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**దేవరుప్పుల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కాంటాలు వేయలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తున్నామని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి పదిరోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ ఒక్కబస్తా ధాన్యాన్ని తూకం వేయలేదని రైతులు తెలిపారు. ధాన్యంరాశులు పోసుకొని నిద్రాహారాలు మాని కావలాగా ఉండాల్సి వస్తుందని రైతులు ఆవేదన వెలిబుచ్చారు. అకాలవర్షం సంభవిస్తే ఆనష్టాన్ని ఎవరు భరించాలని రైతులు దయాకర్ రావుకు వివరించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ చేతకానప్పుడు మద్దతుధరకు కొనుగోలు చేస్తామని కేంద్రాలను ఎందుకు ప్రభుత్వం ప్రారంభించిందని ఆయన ప్రశ్నించారు. రైతుల బాధఏదో వారు పడేవారు కదా అన్నారు. కొనుగోలు చేస్తామని కేంద్రాలను ప్రారంభించి రైతులను నట్టేటా ముంచుదామనే ప్రయత్నం చేస్తుందన్నారు. గన్ని సంచులువచ్చి ఐదు ఆరు రోజులైనప్పటికీ ప్రభుత్వం అలాట్మెంట్ ఎందుకు ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు. అకాలవర్షంతో ధాన్యంరాశులు తడిసి ముద్దైతే, వరదలవల్ల కొట్టుకుపోతే ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతుల సమక్షంలో జనగామ జిల్లాకలెక్టర్ తో ఆయన ఫోన్లో మాట్లాడారు. నేటినుంచి మండలంలో కొనుగోలు ప్రారంభిస్తామని కలెక్టర్ దయాకర్‌రావుకు హామీఇచ్చారు. అనంతరం మళ్లీ ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరిధాన్యం ప్రతీగింజను ప్రభుత్వం కొనాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. లేనిచో ప్రజల పక్షాన ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జనగామ జిల్లానాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు తీగల దయాకర్, నాయకులు బసవ మల్లేశం, కొల్లూరు సోమయ్య, బసవవెంకన్న, పలుగ్రామాల సర్పంచులు, మండల, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**నెక్కొండ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

పేరుకుపోయిన ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాల టీజీ ఈజేఏసి ఆధ్వరనయంలో భోజన విరామ సమయంలో నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నెక్కొండ మండల తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాలోత్ ప్రతాప్ సింగ్, అంకం ప్రవీణ్, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురుజాల శ్రీధర్ రెడ్డి, రాపోలు యాకయ్య, తంగేళ్లపల్లి రవీంద్రనాథ్, డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య బాలాజీ దాసరి కుమారస్వామి డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ భానోత్ జాన్ నాయక్, యుటిఎఫ్ నాయకులు పాక శ్రీనివాస్, టి పి టి ఎఫ్ నాయకులు బెజుగం సురేష్, పి ఆర్ టి యు సభ్యులు, మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బాలయేసు యాజమాన్యం విద్యార్థుల చేయూత



**దేవరుప్పుల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన వికలాంగుల కుటుంబానికి శుక్రవారం బాలయేసు హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన ఉప్పుల మల్లయ్య అతని భార్య ఇద్దరు వికలాంగులే. ఈ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, గృహనిర్మాణం పూర్తి కావస్తోంది. ప్రారంభించడానికి తగినంత ఆర్థిక వనరులు లేకపోవడంతో ఆ కుటుంబం బాలయేసు యాజమాన్యాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మానవతా దృక్పథంతో ఆలోచించి ఆ కుటుంబానికి చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం కలిసి తోచినవిధంగా విరాళాలు సేకరించి రూ.75వేలు ఉప్పుల మల్లయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. అంతేకాకుండా వారి జీవనోపాధిని గుర్తించి కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు తగినంత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ జేసురాజుతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళామతల్లి బిడ్డకు దక్కిన గౌరవం

**తరిగొప్పుల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి దళిత కళాకారుడు భావండ్లపల్లి చిరంజీవికి అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితకళారత్న అవార్డు దక్కింది. హైదరాబాదంలోని రవీంద్రభారతిలో ఉత్సవ కమిటీ వైస్‌చైర్మన్ బైరి వెంకటేశం చేతులమీదుగా అధికారికంగా ఈ అవార్డును చిరంజీవి అందుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ సాంస్కృతిక కళాసేవను గుర్తించి ప్రభుత్వం నన్ను అవార్డుకు ఎంపిక చేయడం చాలా సంతోషకరమని, సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై నిరసన



**రఘునాథపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని టీజీ ఈజెఏసి ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో రఘునాథపల్లి తహసిల్దార్ ఆఫీస్ ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతు ధర్నా నిర్వహించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బలభక్తుల పరిపూర్ణచారి, ఆనందాసు పవన్ కుమార్, యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వ్ యాదవరెడ్డి, టీపీటీఎఫ్ అధ్యక్షులు నాగభూషణం, టీయుపీఎస్ యూనియన్ బాధ్యులు పంచాక్షరి మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ పోచంపల్లి

**రఘునాథపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిలో టోల్గేట్ సమీపంలో సురక్షితమైన తాగునీటి సౌకర్యాన్ని చలివేంద్రాన్ని వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మాజీ ఎంపీపీ స్వర్గీయ బొల్లం బిక్షపతి స్మారకరాకర్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని వారు అభినందించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత ప్రతీరోజు ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. త్వరలో బిక్షపతి పేరుతో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొల్లంఅజయ్, రఘునాథపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్‌గౌడ్, వెల్ది ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజ్, బాల్నే పరుశురాం, పేర్ని ప్రసాద్, పేర్ని లెనిన్, కరీంకొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కల తొలగింపు

**చిల్పూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామసర్పంచ్ నీల కర్ణాకర్ శుక్రవారం గ్రామ సిబ్బందితో కలిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభునయలు పంగ సాంబరాజు, దిండిగల రమేష్, పల్లపు శ్రీలత, గ్రామసిబ్బంది నక్కరాజు, ముక్కర వానేష్,తుపాకుల రాజు పాల్గొన్నారు.

## ఎగ్‌కార్ట్స్ పంపిణీ చేసిన మాజీమంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 25మంది లబ్ధిదారులకు శుక్రవారం దేవరుప్పులలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు. మండలంలో ఉపాధి కోసం చూసేవారికి ఆసరాగా తమపార్టీ నిలబడుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి ఎగ్‌కార్ట్స్ కావాలని ఎన్ఈసీసీ చైర్‌పర్సన్ అనురాధ దేశాయ్‌ని సంప్రదించగా వెంటనే స్పందించి పంపించారన్నారు. నియోజక వర్గం మొత్తంగా సుమారు 110 ఎగ్ కార్టులు పంపిణీ చేయటం జరుగు తుందన్నారు.శుక్రవారం 25ఎగ్ కార్టులు పంపిణీ చేసినట్టు వెల్లడించారు. ఈ ఎగ్ కార్ట్స్ ద్వారా చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశం కల్పించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తీగలదయాకర్, మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండలనాయకులు, పలు గ్రామాల సర్పంచులు, సోషల్ మీడియా నాయకులు, యువజన నాయకులు, పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్‌పై ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

( అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం భాగంగా జనగామ నుండి సిద్ధిపేట రహదారిలోని ఫ్లైఓవర్‌పై శుక్రవారం రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మార్గదర్శకత్వంలో ఆర్ అండ్ బి శాఖ డీఈఈ రియాజ్ అలీ, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పందిరే చేతన్ నితిన్, సీఐ పి.సత్యనారాయణ రెడ్డి, పోలీస్ సిబ్బంది, రవాణాశాఖ అధికారుల సమన్వయంతో నిర్వహించారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఫ్లైఓవర్‌పై అనేక ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించేందుకు గాను జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సూచించారని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు ద్వారా వాహనదారులకు ముందస్తు హెచ్చరిక అందించి, వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకోబడినవని తెలిపారు. ముఖ్యంగా ఫ్లైఓవర్ల వంటి ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజల భద్రతపట్ల కట్టుబాటుతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో సహకరించిన జిల్లా కలెక్టర్‌కు జనగామ పోలీసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగుల నిరసన

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల సాధనే ప్రధాన లక్ష్యంగా టీజీజాక్ జే ఏ సి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వెంకటాపూర్ మండలంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఉద్యోగులు తమ కార్యాలయాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేసి తదనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వెంకటాపూర్ మండల తహసీల్దార్ గిరిబాబు కు మెమోరాండం సమర్పించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి రెండవ పిఆర్సి అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఈహెచ్ఎస్ అమలు, సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలు, చేయాలనే తదితర డిమాండ్స్ తో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ప్రధానంగా



ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలలో రెండవ పిఆర్సి ని వెంటనే అమలుచేయాలనీ, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను వెంటనే విడుదలచేయాలని , పెండింగ్లో ఉన్న డి ఏ, జీపీఫ్, సరెండర్ మరియు మెడికల్ బకాయిలు వెంటనే విడుదలచేసి రాష్ట్రములోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాతపెన్షన్ అమలు చేయాలనీ, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ మెమోరాండంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు అడిచెర్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కమలాకర్, ఎస్ టి యు మండల బాధ్యులు శ్రీనివాస్, సతీష్, తపస్ మండల అధ్యక్షుడు నల్లా రాజిరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ సల్లగొండ పద్మాకర్ రెడ్డి, ఎన్జీవో మండల బాధ్యులు సనప రవి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కుందూరు సుబ్బారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు డి పూర్ణిమ, పి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే కిషోర్ బాబు, ఎస్ రవి, జూనియర్ లెక్చరర్ సంఘ బాద్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి రాజేందర్, కె నరేష్, ఏ శ్రీనివాస్, ఎం రేవతి, ఏ స్రవంతి, డి స్రవంతి, టి సంధ్యారాణి, వి రాజేంద్రం, స్ శ్రీనివాస చారీ, ఎం ఐ స్ కోఆర్డినేటర్ స్ కరుణాకర్ ఐ ఈ ర్ టీ గంగాధర్, రాష్ట్రీయ పండిత పరిషత్ మండల బాధ్యులు కే కృష్ణమూర్తి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది టి లక్ష్మి ౹, సిహెచ్ రవి, ఏ వెంకటలక్ష్మి ౹, వై వెంకట్రావు, ఏ నాగరాజు, కే మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఏ. ఎస్.ఐ. పి. కాంతారావు

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని పసర గ్రామంలో శుక్రవారం భార్య భర్తల మధ్య తగాదా రాగా క్షణికావేశంలో భార్య బావిలో దూకి ఆత్మహత్యకు పయత్నించింది. ఆ మహిళను, పోలీసులు భర్త స్థానికులు సకాలంలో స్పందించి కాపాడారు. అనంతరం ఏఎస్ఐ పి కాంతారావు భార్యాభర్తలు ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చారు. తగాదా వచ్చిన అది తారస్థాయికి చేరకముందే ఎవరో ఒకరు వెనక్కి తగ్గితే ఎలాంటి నష్టం ఉండదని సూచించారు. చనిపోతే సమస్యలు పరిష్కారం కావనీ, బ్రతికుంటే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. జీవితం చాలా విలువైందని పిల్లలు భర్త కుటుంబం అన్ని ఉంటేనే సంతోషం అని అవసరమైతే పోలీసుల సహాయ సహకారాలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## నేటి నుండి పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండల కేంద్రంలో నేటి నుండి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నూనె నరేష్ తెలిపారు. శనివారం ఉదయం 8.00 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, గ్రామోత్సవం, సాయంత్రం జలాధివాసం విగ్రహాన్ని ప్రతిష్టకు ముందు రాత్రంతా పవిత్ర జలంలో ఉంచే కార్యక్రమం, ఆదివారం ఉదయం గణపతి పూజ సామూహిక హోమాలు, సాయంత్రం లక్ష్మీ ౹ పూజలు, దాన్యాధివాసం విగ్రహాన్ని ధాన్యంలో ఉంచి పూజించడం. సకల సంపదలు కలగాలని చేస్తారు. సోమవారం ఉదయం 9 గంటల 29 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, వాస్తు పూజ, ప్రాణ ప్రతిష్ట, దిష్టి కుంభం, ఆశీర్వచనం, అమ్మవారి శక్తిని ఆవాహన చేసే యంత్రాన్ని గర్భగుడిలో స్థాపించడం. ఇదే ప్రధాన ఘట్టం. ప్రాణ ప్రతిష్ట అనగా విగ్రహం లోకి దైవత్వాన్ని ఆహ్వానించి విగ్రహానికి ప్రాణం పోసే క్రతువు. మంగళవారం పెద్దమ్మ తల్లి పట్నం, బోనాలు తెలంగాణ సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి బోనం సమర్పించి పట్నం పేరుతో ఘనంగా ఊరేగింపు చేస్తారు. అంగరంగ వైభవంగా జరుపబడును. భక్తులందరూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంద వీరమల్లు, చొప్పరి సారయ్య, మత్స్యశాఖ చైర్మన్ అలువాల ఐలయ్య, రెడ్డి మహేందర్, రెడ్డి పరశురాం, మెట్టు సురేష్, అలువాల చిన్న ఐలయ్య, అన్నబోయిన దేవేందర్, మంద బిక్షపతి, నర్ర సతీష్, సాద యాదగిరి, మెడబోయిన అశోక్, పోలు సుధాకర్, అన్న బోయిన సారంగం, మంద రమేష్, యాట నరేష్, రెడ్డి ప్రవీణ్, రాయనవేన మహిపాల్, బమ్మ సతీష్, రెడ్డి అరవింద్, యాట రజనీకర్, గుల్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నల్ల బ్యాడ్జీల నిరసన

గోవిందరావుపేట, ప్రభాతవార్త




తెలంగాణ ఉద్యోగుల సంఘాల జె ఎ సి రితిది రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మరియు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో జే.ఏ.సీ. ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**మద్దాలి నాగమణి జిల్లా**

**మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పైన మరియు మంత్రి సీతక్క పైన అసత్య తప్పుడు ప్రచారాలు మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి మీడియా ముందు నాగమణి మాట్లాడారు. బి.ఆర్.ఎస్.పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మతి భ్రమించి మాట్లాడుతున్నారని, ఎద్దేవ చేశారు. గత కొన్ని రోజుల నుండి కావాలని అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన మొబైల్ ఫోన్లలో మంత్రి సీతక్క అవినీతి చేశారని సామాజిక మాధ్యమాల్లో కావాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ, అసత్య ఆరోపణలు చేస్తూ మంత్రి సీతక్క కీర్తిని నాశనం చేసి, ఆత్మస్థైర్యం కృంగతీయడానికి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న బి.ఆర్.ఎస్.పార్టీ కార్యకర్తల తీరును ప్రశ్నిస్తూ, బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి నోటీసులు పంపించి, బదులివ్వండి, నా తప్పుంటే కోర్టులో తేల్చండి, అంతేకాని నిరాధార ఆరోపణలు చేస్తూ నా యొక్క పరువుకు భంగం కలిగిస్తున్నారని మంత్రి సీతక్క నోటీసులు పంపించారని అన్నారు. మంత్రి సీతక్క పై గత కొన్ని రోజుల నుండి 30 కోట్ల స్కాం చేసింది అని ఆరోపణలు చేయడం, దానిని అధికారిక బి.ఆర్.ఎస్.పేజీలో పోస్టు చేయడం దారుణం అని వాటికి ఆధారాలు పట్టుకొని కోర్టుకు రమ్మనడం తప్పా నాగజ్యోతి , మీకు నిజంగా రాజకీయ పరిజ్ఞానం ఉంటే ఇకనైనా జరిగింది ఏంటో తెలుసుకుని మాట్లాడాలి అని హితవు పలికారు. అంతేకాని కెసిఆర్ కి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి అని ప్రశ్నించడం మానుకోవాలి అని హెచ్చరించారు. నిజంగా బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు దమ్ముంటే మంత్రి సీతక్క పంపిన లీగల్ నోటీసులకు బదులివ్వండి అని అన్నారు. ఇకనైనా నాగజ్యోతి లీగల్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందని, మంత్రి సీతక్క అవినీతి చేయలేదు కాబట్టి బరాబర్ నోటీసు పంపింది, మీరు అబద్ధపు ప్రచారాలు చేశారు కాబట్టి బదులివ్వడానికి కూడా భయపడుతున్నారు అని అన్నారు. ఇకనైనా మీ అతి తెలివి తేటలు చాలించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ, తోకల అహల్య, అనిత, వజ్రమ్మ, ప్రమీల, ఎండి. మాజిత, రమ్య, కృప తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు

**ప్రభుత్వ పాఠశాలలు అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉన్నాయి**

**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎంపీడీవో**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 17:




మండలంలోని చిన్నబోయినపల్లిలో నిర్వహించిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటఖి కార్యక్రమం, సర్కారు బడిపై ఉన్న అపోహలను తొలగిస్తూ ఒక గొప్ప మార్పునకు పునాది వేసింది. కేవలం పిల్లలను బడిలో చేర్పించడమే కాకుండా, మన విద్యా వ్యవస్థపై ప్రజల్లో బలమైన నమ్మకాన్ని పెంచేలా ఈ కార్యక్రమం సాగిందిఏ వ్యవస్థలోనైనా మార్పు అనేది బాధ్యత గల వ్యక్తుల అడుగు నుంచే మొదలవ్వాలని ఈ వేదిక నిరూపించింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు లహీమ్ స్వయంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ ఎంఈఓ మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించడం జరుగుతుందని అపోహలు వీడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు ప్రశాంతి ముందుకు వచ్చి తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తానని ప్రైవేట్ స్కూళ్లలో భారీ ఫీజులు కట్టించుకుంటున్నారే తప్ప, పిల్లల్లో సహజమైన తెలివితేటలు పెరగడం లేదని, కార్పొరేట్ చదువులు కేవలం మార్కుల కోసమే పనికొస్తున్నాయని వివరించారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లోనే దొరుకుతుందని ఆమె సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సహా పాలకవర్గ సభ్యులంతా తమ పిల్లలను ప్రభుత్వ బడికే పంపిస్తామని సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వాహన దారులు భద్రత పై దృష్టి పెట్టాలి

**పర్వతగిరి సీఐ రాజగోపాల్**

ప్రభాతవార్త పర్వతగిరి :



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో శుక్రవారం రోజున వాహన దారులు వ్యక్తిగత భద్రతపై దృష్టి పెట్టాలని వాహనాలు నడిపే క్రమంలో తలకు హెల్మెట్,కారు నడిపే సమయంలో సీటు బెల్టు ధరించాలని పర్వతగిరి సీఐ రాజగోపాల్ తెలిపారు.శుక్రవారం పర్వతగిరి ఎస్ ఐ. బి. ప్రవీణ్ కుమార్ తో అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత వాహనదారుల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ తల్లి సెంటర్లో గ్రామ యువత, ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రతి వ్యక్తి బాధ్యతగా మెదిలి యాక్సిడెంట్ అయిన వ్యక్తులను కాపాడే ప్రయత్నం చేయాలన్నారు. అందులో భాగంగా 108 కు,పోలీస్ శాఖకు,కుటుంబ సభ్యులకు తెలిపి ప్రాణాలు కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం 25వేల పారితోషకం ఇస్తోందని పోలీస్ శాఖ నుండి కూడా ఆ వ్యక్తికి ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ ఉప సర్పంచ్ గొడుగు ఏకాంత వార్డు సభ్యులు యువకులు 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రడం భరత్ కుమార్ ఉపాధ్యాయ వృత్తికి స్వచ్ఛంద విరమణ

గీసుగొండ ప్రభాతవార్త.





గీసుగొండ మండలంలోని రాంపూర్ సర్పంచ్ రడం భరత్ కుమార్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. వీరుపర్వతగిరి మండలంలోని ఎం పీ యు పి ఎస్ సోమారం పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందించిన రడం భరత్ కుమార్ సామాజిక సేవా దృక్పథంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి రాంపూర్ సర్పంచిగా గెలుపొంది ప్రస్తుతం గ్రామ ప్రజల సేవలో నిమగ్నమయ్యారు. ఎన్నికల నిబంధనావలిని అనుసరించి స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,సిబ్బంది కలిసి పూలమాలలతో, బొకేలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ,"తక్కువ కాలం మాత్రమే మా పాఠశాలలో పనిచేసినప్పటికీ, రడం భరత్ కుమార్ విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి పట్ల అపారమైన కట్టుబాటుతో పనిచేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు స్వయంగా ముందుకు వచ్చి, "ఆర్ ఓ " వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం, అలాగే తన స్వంత ఖర్చులతో స్కూల్ యూనిఫాంలు, స్కూల్ బ్యాగ్‌లను అందించడం ఆయన సేవాభావానికి నిదర్శనం" అని తెలిపారు.....

వీరి జీవితంలో ఇది సువర్ణ అక్షరాలతో లిఖించబడే విషయం స్వచ్ఛందంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి సమాజ సేవకు అంకితం కావడం గొప్ప నిర్ణయమని అభినందించారు. ఉపాధ్యాయులు రడం భరత్ కుమార్ మాట్లాడుతూ మీరు చూపిన ప్రేమ అభిమానాలను చిరస్థాయిగా నా మదిలో ఉంచుకుంటానని, ఎప్పుడైనా నా అవసరం ఉంటే ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి నా శక్తి మేరకు మన పాఠశాలకు సేవలు అందిస్తానని వాగ్దానం చేశారు. ఉపాధ్యాయులు కె. నారాయణరెడ్డి, డి. సంపత్ రావు, పి. శైలజ, యం. కవిత, సోమారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, జమాల్‌పురం సర్పంచ్ జన్ను కనకయ్య, ఎ ఎ పి సి చైర్మన్ రాపాక రజిత, ఖీఎం ఈ ఓబి ఎ. బిక్షపతి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జి. లింగరెడ్డి, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు భుక్య రాములు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, డి టి ఎఫ్ మండల అధ్యక్షుడు యం. రామ స్వామి, రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు శి. అశోక్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్ళు, గ్రామ ప్రజలు,రడం భరత్ గారి యొక్క అభిమానులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మీ వ్యాపారాలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి!

**సెర్ప్ డి ఆర్ డి ఎ రేణుకా దేవి**

గీసుగొండ ప్రభాతవార్త.



మండల సమైక్య గీసుగొండ మండల కార్యాలయంలో గట్టు రాధిక అధ్యక్షతన "ఉద్యమ్ రిజిస్ట్రేషన్" పై ఖివి వో ఏఖి లకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుక దేవి ముఖ్యఅతిథిగా విచ్చేసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రతి మహిళ ఆదాయ అభివృద్ధి ని ఉద్యమ్ ఆధార్ లోకి తీసుకురావాలి, చిన్న వ్యాపారం అయినా..పెద్ద కంపెనీ అయినా గుర్తింపు లేకపోతే అవకాశాలు కోల్పోతారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ మీ వ్యాపారానికి అధికారిక గుర్తింపు నిస్తుంది. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పొందడం వల్ల, తక్కువ వడ్డీ రేట్లతో బ్యాంకు లోన్స్, ప్రభుత్వ టెండర్స్ లో ప్రాధాన్యత, ఉత్త్వ పథకాలు, సబ్సిడీలు పొందవచ్చు, మీ వ్యాపారం గవర్నమెంట్ సపోర్టు పొందాలన్నా,మార్కెట్లో రాణించాలన్న.. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. ఎం శ్రీలత జిల్లా ఈడీసీ మేనేజర్ మాట్లాడుతూ యంఎస్ యంఇ ద్వారా మీ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే లైఫ్ టైమ్ వ్యాలిడిటీ ఉంటుంది. రెన్యువల్ అవసరం లేదు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తో,మీ కలల వ్యాపారానికి నిజమైన గుర్తింపు వస్తుందని అన్నారు.డిపిఎం శంకర్ మాట్లాడుతూ, సిఐఎఫ్, బ్యాంక్ లింకేజీ , స్త్రీ నిధి తదితర మార్గాల ద్వారా పొందే రుణాలతో జీవనోపాధి పొందాలన్నారు. పెట్టుబడి ప్రణాళికలు రూపొందించుకొని త్వరగా అధిక ఆదాయం పొందే మార్గాలు అన్వేషించాలన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ భారత పౌరసత్వానికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో.. వ్యాపార, పరిశ్రమ అభివృద్ధికి ఉద్యమ ఆధార్ కార్డు అంతే ముఖ్యమని దీనిపై విఓఏ లు ఉచితంగా ఉద్యమ్ ఆధార్ కార్డు అందించడానికి సిద్ధంగా ఉన్నారని, దీనికోసం లబ్ధిదారులు ఆధార్,పాన్,మొబైల్ అందజేయాలని తెలిపారు.యూ బి ఐ మేనేజర్ అజయ్ మాట్లాడుతూ ప్రతినెల బ్యాంకు లింకేజీ రుణాలు క్రమం తప్పకుండా చెల్లించాలని అన్నారు. మండల సమైక్య అధ్యక్షురాలు రాధిక,కార్యదర్శి శారద, కోశాధికారి శిల్ప, సీసీలు సురేశ్, నర్సయ్య,శ్రీలత, స్త్రీనిధి మేనేజర్ కపిల్, అకౌంటెంట్ జయంతిక,ఆపరేటర్ నాగరాజు, వివోఏలు పద్మ ,జయలత, లావణ్య,నిర్మల, జ్యోతి,భాగ్యలక్ష్మి త, రాజు,కిరణ్,సుధాకర్ ,ప్రకాష్, పాల్గొన్నారు.

## నో హెల్మెట్..నో పెట్రోల్ అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటి ఏప్రిల్17 ప్రభాతవార్త



రోడ్డు భద్రత కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.ప్రజాపాలన-ప్రగతి కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పెట్రోల్ బంక్ యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయడానికి "నో హెల్మెట్.. నో పెట్రోల్" అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని పెట్రోల్ బంక్ యజమాన్యాన్ని ఆదేశించారు.పెట్రోల్ బంకులకు వచ్చే వాహనదారులకు హెల్మెట్ అవసరంపై అవగాహన కల్పించాలని,నియమాలు పాటించే వారిని ప్రోత్సహించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని,ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంచడంలో పెట్రోల్ బంక్ యజమానులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ పేర్కొన్నారు.శనివారం తో అరైవ్ అలైవ్ కార్యక్రమం చివరి రోజున పెట్రోల్ బంకు కి హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ ధరించి వచ్చే వారికి గులాబీ పువ్వును బహుకరించి సురక్షి తమైన ప్రయాణం చేయాలని సూచించాలని వాహనదారులకు అవేర్నెస్ కల్పించే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన

వెంకటాపురం ప్రభాతవార్త ::



శుక్రవారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ అనంతరం తెలంగాణ ఎంప్లాయ్ అసోసియేషన్ తరఫున నిరసన కార్యక్రమంలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ 2వ పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలనీ, ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను వెంటనే అమల్లోకి తీసుకురావాలనీ, బకాయిల విడుదల: 13 వేల పైచిలుకు ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఒకేసారి విడుదల చేయాలనీ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనీ పెండింగ్‌లో ఉన్న మొత్తం 63 డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## క్షణం ఆనందం కోసం జీవితాలు బలి కావొదు

**పసర ఎస్ఐ తాజుద్దీన్**

గోవిందరావుపేట ప్రభాతవార్త



క్షణంఆనందం కోసం, జీవితాలను బలి చేసుకోకూడదని, ఆవేశంలో ఒక నిమిషం ఆలోచిస్తే సమస్య పరిష్కారానికి ఒక ఆలోచన వస్తుందని ఆలోచన జీవితాన్ని మార్చుతుందని పసర ఎస్. ఐ. అన్నారు. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ,వాహనాలు నడుపుతూ రీల్స్ చూస్తే మీతో పాటు ఎదుటివారూ ఆ క్షణంలోనే, ప్రమాదంలో పడతారని,ములుగు జిల్లాలో ఈ ఏడాది 6 నెలల్లో 23 రోడ్డు ప్రమాదాలు సెల్‌ఫోన్ వాడకం వల్లేనని, రీల్స్ కంటే ప్రాణాలు ముఖ్యం. ఒక లైక్, ఒక షేర్ కోసం మీ కుటుంబాన్ని రోడ్డున పడేయవద్దు" అని పసర సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాజుద్దీన్ యువతను ఉద్దేశించి భావోద్వేగంతో విజ్ఞప్తి చేశారు.ములుగు జిల్లాలో గత 6 నెలల్లో జరిగిన 87 రోడ్డు ప్రమాదాల్లో 23 ప్రమాదాలకు కారణం వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ చూడడమే అని పోలీస్ రికార్డులు చెబుతున్నాయి. వీటిలో 8 మంది యువకులు ప్రాణాలు కోల్పోగా, 15 మంది కాళ్లు, చేతులు పోగొట్టుకొని వికలాంగులుగా మారారు. కల్లముందు జరిగిన ఘటన గత నెలలో మండలంలోనే 19 ఏళ్ల ఓ కుర్రాడు బైక్ నడుపుతూ రీల్స్ చూస్తూ, ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఆ కుర్రాడితో పాటు ఆటోలో ఉన్న గర్భిణీకి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి నిర్లక్ష్యం ఇద్దరి కుటుంబాలను రోడ్డున పడేసింది.అని ఎస్ఐ తాజుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు.3 సెకన్ల మతిమరుపు చాలు 60 వేగంతో వెళ్తున్నప్పుడు 3 సెకన్లు ఫోన్ చూస్తే, వాహనం 50 మీటర్లు ముందుకు వెళ్తుంది. ఆ 3 సెకన్లలోనే ప్రాణం పోతుంది. రీల్స్ చూస్తున్నప్పుడు మన మెదడు రోడ్డు మీద కాకుండా స్క్రీన్ మీద ఉంటుంది. హారన్ వినపడదు, స్పీడ్ బ్రేకర్ కనపడదు.నాకేం కాదులే" అనే ధీమా నేను ఎక్స్‌పర్ట్ డ్రైవర్" అనే అతి నమ్మకమే అసలు ప్రమాదం అని ఎస్ఐ హెచ్చరించారు. తల్లిదండ్రుల బాధ్యత మీ పిల్లలకు బైక్ ఇచ్చే ముందు"రీల్స్ చూస్తూ నడపవద్దు" అని 100 సార్లు చెప్పండి. ఫిర్యాదు చేయండి ఎవరైనా నిర్లక్ష్యంగా ఫోన్ చూస్తూ వాహనం నడుపుతుంటే 100కు డయల్ చేసి వాహనం నంబర్ చెప్పండి.అని తెలియజేశారు. పోలీస్ యంత్రాంగం ప్రతి మండల కేంద్రంలో నో రీల్స్ వైల్ డ్రైవింగ్, అనే బోర్డులు ఏర్పాటు చేయాలి. స్కూల్, కాలేజీల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి. ఒక రీల్ 30 సెకన్లు. మీ జీవితం 6070 ఏళ్లు. 30 సెకన్ల కోసం 70 ఏళ్ల జీవితాన్ని నాశనం చేసుకోవద్దు" అని అరైవ్ అలైవ్ లో భాగంగా కోరుతున్నాం.

# పార్లమెంట్ వద్ద ఎంపీ కడియం కావ్య ధర్నా

**ఏప్రిల్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

భాజపా ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చిన వ్యాఖ్యలను తీవ్రంగా నిరసిస్తూ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ మకర ద్వారం వద్ద కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "బీజేపీ క్షమాపణలు చెప్పాలి", "తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి" అంటూ నినాదాలతో పార్లమెంట్ ప్రాంగణం మార్మోగింది. భాజపా ఎంపీ తేజస్వీ సూర్యతో పాటు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. ధర్నాలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వమాట్లాడుతూ.. దశాబ్దాల ఉద్యమం, ఎన్నో బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత దురదృష్టకరమని, ఇది తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. రాజకీయంగా కాంగ్రెస్‌కు నష్టం తెలిసినా,



సోనియా గాంధీ పెద్ద మనసుతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. బీజేపీ నేతలు తెలంగాణ పట్ల నిరంతర వ్యతిరేక ధోరణి కొనసాగిస్తున్నారని, 'బ్లాక్ డే' వంటి వ్యాఖ్యల ద్వారా ప్రజల భావోద్వేగాలను అవమానిస్తున్నారని విమర్శించారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు

## టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుక్ ఫండ్



**ఏప్రిల్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ 135వ జన్మదిన వేడుకల సందర్భంలో హైదరాబాద్లోని ఆర్టీసీ కళాభవన్ లో జరిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకల సందర్భంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ బద్ధంగా అందించిన హక్కులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయిలో ఎదిగిన అంబెడ్కర్ వాదులు బాబా సాహెబ్ అంబెడ్కర్ చదువు కొరకు స్కాలర్షిప్ ను అందించిన బరోడా మహారాజ్ షాయాజిరావు గైక్వాడ్ (బరోడా సంస్థానాధీశుడు) స్ఫూర్తితో ప్రేరణ పొందిన ఉన్నత ఉద్యోగ స్థానంలో ఉన్నటువంటి వ్యక్తుల సహకారంతో టీ జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వేదిక ద్వారా టి జి ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి చేతుల మీదుగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఐదుగురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల బుక్ ఫండ్ ను అందించడం జరిగింది. ఈ పారితోషికం ఎస్. అశ్విని కుమార్ (ఎంఎస్సీ అగ్రికల్చర్)( యూ పి పి ఎస్ సి ఆస్పరెంట్), ఎస్. మనీషా (పారామెడికల్ కోర్స్ ), కే. సాయి ( బి.ఎడ్), కే. శంకర్ (ఎంటెక్) లు అందుకున్నారు. వల్లూరి బాబు జీడిమెట్ల డిపో ఏ డి సి కుమారుడు అయిన వల్లూరి అర్జున్ తెలంగాణ స్టేట్ కిక్ బాక్సర్ ఛాంపియన్ , ఎం అంజలి జీడిమెట్ల డిపో కండక్టర్ ఇంటర్నేషనల్ ఆర్చరీ విభాగంలో గోల్డ్ మెడలిస్ట్ , పి సుస్మిత స్వరాజ్ జీడిమెట్ల డిపో ఏ డి సి ఎల్.ఎల్.బి గోల్డ్ మెడలిస్ట్ వీరికి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మెమొంటో తో టి జి ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ కుష్రో ఖాన్ , వెంకన్న , సొలమన్ రాజ్, రాజశేఖర్ మరియు రంగారెడ్డి రిజినల్ మేనేజర్ శ్రీలత , సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషాదేవి గార్ల చేతుల మీదుగా వీరికి ఘనంగా సత్కారం చేయడం జరిగింది. అలాగే ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కు విశిష్ట సేవలు అందించిన రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీలు కత్తుల యాదయ్య, పద్మారావు, థామస్ రావు, సుభాష్ , గడ్డం శ్రీనివాస్ గార్లకు కుటుంబ సమేతంగా అసోసియేషన్ మెమొంటోలను అధికారుల చేతుల మీదుగా ఇచ్చి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంటం కృష్ణ, రాష్ట్ర చైర్మన్ రాజయ్య నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, అధికార ప్రతినిధి పాకాల ప్రభాకర్, రాష్ట్ర కోశాధికారి లాలయ్య, కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, మహిళా నాయకురాలు లలిత, గ్రేటర్ హైదరాబాద్ జోన్ సెక్రెటరీ ప్రెసిడెంట్ నిరంజన్ ఆనంద్, సికింద్రాబాద్ రీజినల్ సెక్రెటరీ ప్రెసిడెంట్ బి బి సింగ్, నరేందర్ , రంగారెడ్డి రీజినల్ ప్రెసిడెంట్ సూర్య నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**.కమలాపూర్: ప్రభాత వార్త.**



విబీజిరాంజీ బిల్లును రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, లక్ష్మీ మ్మపురం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంలోకి యంత్రాలు రావడంతో కార్మికులకు పనులు పూర్తిగా తగ్గిపోయాయని, గ్రామాల్లో పనులు లేక అనేకమంది పేదలు పొట్ట చేత పట్టుకొని వలస బాట పడుతున్నారని విబిజి రాంజీ బిల్లును వెనక్కి తీసుకొని ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాలని రాష్ట్రాల పైకి నెట్టి కార్మికులను ఉపాధికి దూరం చేయొద్దని ఆయన కోరారు. జిల్లాలో ఉపాధి హామీ పనులు నత్త నడకన జరుగుతున్నాయని అధికార యంత్రాంగం ఉపాధి హామీ పనుల పట్ల పూర్తి శ్రద్ధ వహించి జిల్లాలోని కూలీలందరికీ పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని 200 రోజులకు పని దినాలను పెంచాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోరే రంజిత్, డిబీఎఫ్ జిల్లా నాయకుడు మోరే ఐలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు బాలరాజు, ఉపాధి హామీ కూలీలు గొర్రె మహేందర్ రెడ్డి, దూలం లింగమూర్తి, మూగల బొమ్మిరెడ్డి, పూజారి సారయ్య, గట్ల మల్లారెడ్డి, కందిరికుంట్ల పాపిరెడ్డి, పల్లపు మొగిలి, మేకల గట్టు మల్లు, కానుల శ్రీనివాస్, గడ్డం సమ్మయ్య, చెరిపెల్లి సాంబయ్య, మార్క సమ్మక్క, పల్లపు కోమల, చెరిపెల్లి సౌందర్య, గడ్డం పద్మ, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీ జి ఈ జె ఏ సి) ప్రధానమైన డిమాండ్లు

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 17**

( టి జి ఈ జె ఏ సి )పిలుపుమేరకు ఈరోజు తాసిల్దార్ రాయపర్తి కార్యాలయం సిబ్బంది తెలంగాణ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై శ్రీయుత గౌరవ తాసిల్దార్ రాయపర్తి గారికి వినతి పత్రం సమర్పించానైనది. రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షనర్ల యొక్క పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలి. జూన్ రెండవ తేదీ నాటికి పిఆర్సి అమలు చేయాలి. పిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధించాలి. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల యొక్క సమస్యను పరిష్కరించాలి. 2004 సెప్టెంబర్ 1 వ తేదికి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయాలి. ఇవి మా ప్రధానమైన డిమాండ్లు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమారి గారు లీళి లు చంద్రమోహన్, సంధ్యారాణి. వీరస్వామి కళ్యాణ్ జూనియర్ అసిస్టెంట్ మురళి అరుణ శిరీష పద్మ జి పి ఓ లు. రమేష్ సురేష్ సదానందం నరేష్ సంపత్ వీరేష్ సంజీవ శంకర్ రాధిక రోజా వెంకటేష్ యుగేందర్ మురళి మనోహర్ రాజు సోమయ్య రాజు సతీష్ అంజయ్య సోమిరెడ్డి గార లు పాల్గొన్నారు




## బీజేపీపై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు

**ఏప్రిల్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలు, వ్యాఖ్యలపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించే విధంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ సాక్షి గా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్రాన్ని పాకిస్తాన్‌తో పోల్చడం అత్యంత దుర్మార్గమని నాయిని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తక్షణమే బీజేపీ మంత్రులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలకు వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దక్షి ణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపుతోందని, ఇది ఒక కుట్రగా ప్రజలకు ఇప్పుడు బహిర్గతమవుతోందని ఆయన విమర్శించారు. దేశంలో అభివృద్ధి పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, కుల మతాల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయడం లేదని ఆరోపించారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బీజేపీ మంత్రులు, ముఖ్యంగా బండి సంజయ్ కుమార్ మరియు కిషన్ రెడ్డి వంటి నాయకులు తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వారు గట్టిగా మాట్లాడాల్సిన బాధ్యతను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ బిల్లుకు తమ మద్దతు ఉన్నప్పటికీ, దక్షి ణాది రాష్ట్రాలకు నష్టం కలగకుండా కొన్ని సవరణలు చేయాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ వంటి రాష్ట్రాలు చెల్లిస్తున్న పన్నుల్లో ఒక రూపాయి వెళితే కేవలం 25 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, మిగతా నిధులు ప్రధానంగా ఉత్తరాది మరియు బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దక్షి ణాది రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం మానుకుని సమానత్వంతో వ్యవహరించాలని నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు

## రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు



## కాపాడేందుకు మాక్ డ్రిల్

**ఆత్మకూరు: ప్రభాతవార్త ఏప్రిల్ 17**

,ఆత్మకూరు మండలంలోని గూడెపాడ్ సెంటర్‌లో శుక్రవారం సీఐ సంతోష్ ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి, గాయపడిన వారికి ఎలా ప్రథమ చికిత్స అందించాలి అనే అంశాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అరేవ్ అలేవ్ నాలుగో దశ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రమాదాల్లో గాయపడిన వారికి కార్డియో పల్మనరీ రెస్పిటేషన్ (సీపీఆర్) విధానం ద్వారా ప్రాణాలు ఎలా కాపాడవచ్చో పోలీసు అధికారులు ప్రదర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడం ఎంతో కీలకమని, తొలి గంటను గోల్డెన్ హావర్ అని పిలుస్తారని తెలిపారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహావీర్ స్కీం మరియు పీఎం రాత్ స్కీం పథకాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వాహనదారులు పాల్గొన్నారు

# వాహనదారులకు వేగం కంటే ప్రాణం ముఖ్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## ఒక్క క్షణం జాగ్రత్త జీవితాంతం భద్రత

## హెల్మెట్ దారులకు గులాబీ పువ్వు తో అభినందనలు తెలిపిన కలెక్టర్

వరంగల్ సిటి ఏప్రిల్17 ప్రభాతవార్త




వాహనదారులకు వేగం కంటే ప్రాణం ఎంతో ముఖ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రజాపాలన-ప్రగతి కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరంగల్‌లో శుక్రవారం నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం తో ప్రజల్లో చైతన్యం నింపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ ప్రాంగణంలో బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి నిర్వహించిన బైక్ ర్యాలీ ద్వారా రోడ్డు భద్రతపై స్పష్టమైన సందేశం ప్రజలకు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాణం కన్నా విలువైనది మరేదీ లేదని స్పష్టం చేశారు. వేగం కాదు, జాగ్రత్తే మనలను గమ్యానికి సురక్షి తంగా చేర్చుతుందని పేర్కొన్నారు. నిరక్ష్యంగా వాహనం నడుపుతే ప్రాణం పోతే తిరిగి రాదని గుర్తు చేశారు. కాగా ముందస్తు ప్రణాళికతో ప్రయాణిస్తే అతివేగం అవసరం లేకుండా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహన ప్రయాణంలో హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. నియమాలను పాటించడం ద్వారా మన జీవితానికే కాదు, కుటుంబాల భవిష్యత్తుకు రక్షణ కల్పించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీట్ బెల్ట్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులను గులాబీ పువ్వుతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గణేష్, ఆర్టీవో అధికారి శోభన్ బాబు, డియార్వో విజయలక్ష్మీ, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, జడ్పి సీఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం

వర్ధన్నపేట/ఏప్రిల్ 17 ప్రభాత వార్త



వర్ధన్నపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి గాను దోస్త్ ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోషయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం మన కళాశాల ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఈ క్రింది ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఒరిజినల్ టీసీ , ఎస్సెసీ మెమో, ఇంటర్మీడియట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్లు (6వ తరగతి నుండి ఇంటర్ వరకు), కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం (ఏప్రిల్ 2025 తర్వాత పొంది ఉండాలి), ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నంబర్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియలో సందేహాలు ఉన్నా లేదా ఇతర వివరాల కోసం కళాశాల ప్రతినిధులను ఈ క్రింది నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఫోన్ నంబర్లు: 9849747325, 8106056196. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలను ఎంచుకుని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందుకోవాలని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## ప్రీ స్కూల్ విద్య,ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

### చిన్నారుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి పునాది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి ఏప్రిల్17 ప్రభాతవార్త



ప్రీ స్కూల్ విద్య, పిల్లల ఆరోగ్యం పై సంబంధిత శ్రద్ధ వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలోని శంభునిపేట, గుంటూరుపల్లి ప్రాంతాల్లోని అంగన్వాడి కేంద్రాలను శుక్రవారంజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీస్కూల్ విద్య, ఆరోగ్య సేవలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గుంటూరుపల్లి అంగన్వాడి భవన నిర్మాణాన్ని తుది మెరుగులతో త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని, అలాగే కాంపౌండ్ గోడ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శంభునిపేట అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించి చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు, శుభ్రత, హాజరు నమోదులను కూడా పరిశీలించి, అవసరమైన మెరుగుదల చేపట్టాలని అధికారులనుఆదేశించారు. బాల్యవివాహాల నియంత్రణలో మహిళలు ముందుండి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఆడపిల్ల డిగ్రీ వరకు తప్పనిసరిగా చదువుకోవాలని, విద్య ద్వారా వారి ఆలోచనా శక్తి పెరిగి భవిష్యత్తును మెరుగ్గా నిర్మించుకునే సామర్థ్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ అంశంపై అంగన్వాడి కార్యకర్తలు గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



## క్షణ కాలపు వేగం.. నూరేళ్ల విషాదం

### వర్ధన్నపేట రోడ్డుపై పోలీసుల జీవన్మరణ పాఠం

వర్ధన్నపేట/ఏప్రిల్ 17 ప్రభాత వార్త



హదారిపై రక్తం చిందినప్పుడు కలిగే వేదన వర్ణనాతీతం. ఆ ప్రమాద తీవ్రతను కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, వాహనదారుల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా వర్ధన్నపేట పోలీసులు వినూత్నంగా స్పందించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కొత్తపల్లి క్రాస్ రోడ్డు జాతీయ రహదారిపై నిర్వహించిన ఈ డెమో యాక్సిడెంట్ యువతలో ఆలోచన రేకెత్తించింది.

**అధికారుల సమక్షంలో లైవ్ డెమో:** ఈ కార్యక్రమం కేవలం ఒక సూచనగా కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రమాదం జరిగినప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు చూపించారు. వర్ధన్నపేట ఏసీపీ సీఐ , ఎస్ఐ లతో పాటు విబీ563 హైవే దీని, శి!!తీ దీని, లీజు। అధికారులు సమన్వయంతో ఈ ప్రదర్శనను నిర్వహించారు. ఒక రోడ్డు ప్రమాదాన్ని సృష్టించి , ఆ సమయంలో ప్రజలు భయాందోళనకు గురికాకుండా చేపట్టాల్సిన అత్యవసర చర్యలను వివరించారు.

**ప్రమాదం జరిగితే వెంటనే ఏం చేయాలి?:** రోడ్డుపై ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన మొదటి గంటలో బాధితుడికి అందే వైద్యం ప్రాణదాతగా మారుతుందని, గాయపడిన వ్యక్తిని ఎలా తరలించాలి, రక్తస్రావం ఆపడానికి ఏం చేయాలి అనే అంశాలను లైవ్ డెమో ద్వారా హైవే అధికారులు , పోలీసు యంత్రాంగం ప్రమాద సమయంలో ఎంత వేగంగా స్పందిస్తారో ప్రజలకు వివరించారు. నీ వేగం.. నీ కుటుంబానికి శోకం ముఖ్యంగా యువత అతివేగం, నిరక్ష్యపు డ్రైవింగ్‌పై అధికారులు తీవ్రంగా స్పందించారు. మీరు ధరించే హెల్మెట్ కేవలం పోలీసుల చలానా నుండి తప్పించుకోవడానికి కాదు.. మీ ఇంట్లో మీ కోసం ఎదురుచూసే తల్లిదండ్రుల చిరునవ్వు కోసం అని అధికారులు వివరించారు.

**సామాజిక మార్పు దిశగా ప్రజా పాలన**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.




## తెలంగాణ ఎంప్లాయిస్, అండ్ పెన్షనర్స్ జేఏసి ఆధ్వర్యంలో మండల స్థాయి నిరసనలు

గీసుగొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త.



ఈరోజు గీసుగొండ తహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ బాధ్యులు ,ఉద్యోగులు, ఉపాధ్యాయులు సుమారు వందమంది మండల స్థాయి నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తదనంతరం ఎమ్మార్వో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ఖిచెన్న మాధవుని ప్రియాంకఖి కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, అందరికీ హెల్త్ కార్డ్స్ అమలు చేయాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. రవీందర్, పిఆర్టియు గీసుగొండ ప్రెసిడెంట్ కల్లూరి వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ మార్త శ్రీనివాస్, యుటిఎఫ్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మల్సూర్ , రాహుల్, డిటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రమేష్, రజనీకాంత్ , రూప్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కుమార్, మండల అధ్యక్షులు సాగర్ , పీజీహెచ్ఎం సుభాష్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైవర్లు "గోల్డెన్ అవర్"పై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



రోడ్ ప్రమాదాల సమయంలో డ్రైవర్లు "గోల్డెన్ అవర్" పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న అరైవ్ అలైవ్ కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో "గోల్డెన్ అవర్" అంశంపై డ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు భయపడి అక్కడి నుంచి వెళ్లిపోకుండా, బాధితులను కాపాడేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్‌తో కీలకమని, ఆ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రమాదం చేసి పారిపోవడం తీవ్రమైన నేరమని, భారతీయ న్యాయ సంహిత ప్రకారం కఠినశిక్షలు అమల్లో ఉన్నాయన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో పదేళ్లవరకు జైలుశిక్ష పడుతుందని, ప్రమాదం గమనించిన వారు అక్కడే ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని వివరించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రజలు సురక్షితంగా ప్రయాణించి తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలన్న లక్ష్యంతో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని, ఆ సమయంలో వాకచక్యంగా స్పందించి, గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. అంతకుముందు రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న క్షతగాత్రులను గోల్డెన్ అవర్‌లో సీపీఆర్ చేసే విధానాన్ని వైద్యాధికారులు రవికృష్ణ, సరిత, అలాగే 108సేవలపై 108 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాము, అదే విధంగా రాహవీర్ పథకం, పీఎం రాహత్ పథకాలపై ఐఆర్‌పీడీ డీఎం (ఎన్‌పిసి) టీ. శివ ప్రసాద్ డ్రైవర్లకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారాశిక్షణ ఇచ్చి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం లారీ, ఆటో అసోసియేషన్ సభ్యులు, పాఠశాల బస్, ఆటో, లారీ డ్రైవర్లకు లైసెన్స్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పండరి చేతన్, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మల్లికార్జున రావు, వైద్యాధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనగామ



## అద్దె ఇల్లు చూసేందుకు వచ్చి వివాహిత ఆత్మహత్య

**జనగామ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**





జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మహిళ ఇల్లు అద్దెకు తీసుకునేందుకు వచ్చి అదే ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం... ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన గుత్తా నవీత (34) అనే మహిళ అప్పులు ఎక్కువై ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఇంట్లో ఎవరికి చెప్పకుండా మానసికంగా బాధపడుతూ గురువారంరోజు తన ఇంటినుంచి బయలుదేరిందని, శుక్రవారం ఉదయం జనగామ బాలాజీనగర్‌కు చేరుకుని అక్కడ ఒక ఇంటిని అద్దెకుకావాలని యజమానిని సంప్రదించిందని, అయితే, కిరాయికి సంబంధించి చర్చలు ముగిసి, ఇంకా ఇంట్లోకి ప్రవేశించకముందే ఆమె అదేగదిలో విగతజీవిగా కనిపించింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# సుస్థిర వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక దృష్టిసారించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



సుస్థిర వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేకదృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన పథకం అమలుపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా టాస్క్‌ఫోర్స్ కమిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంటల ఉత్పాదకత పెంపుకోసం మెరుగైన విత్తనాలు, ఎరువుల వినియోగంపై మార్గదర్శకాలు, రైతులకు శిక్షణకార్యక్రమాలు నిర్వహణ, కిసాన్ క్రెడిట్, ప్రత్యామ్నాయపంటల సాగుకు ప్రోత్సాహం, మట్టిపరీక్షలు, పంటల ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయశాఖ అధికారిణికి సూచించారు. తోట పంటల (హార్టికల్చర్) విస్తరణ, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి మైక్రో ఇరిగేషన్ పద్ధతుల ప్రోత్సాహం, పండ్ల, కూరగాయల ప్రాసెసింగ్ యూనిట్లు, ఎపికల్చర్ కింద మష్రూమ్, తేనె వంటి వాటిని ప్రోత్సహించాలని ఉద్యాన శాఖ అధికారికి సూచించారు. పశువుల ఆరోగ్య సేవలు, టీకాలు, పాలు, మాంసం ఉత్పత్తి పెంపుచర్యలు, పశుపోషణపై రైతులకు శిక్షణ ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ అధికారికి సూచించారు. చేపలపెంపకం ప్రోత్సాహం, చెరువుల వినియోగం, మెరుగుపరచడం, మత్స్యకారులకు సబ్సిడీలు, సాంకేతికపరిజ్ఞానం, విధానం, రాస్ టెక్నాలజీని ఉపయోగించేలా అవగాహన కల్పించాలని మత్స్యశాఖ అధికారికి సూచించారు. రైతులకు పంటరుణాలు, ఇతర ఆర్థికసాయం, స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు, ఆర్థిక చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. కొత్త వ్యవసాయ సాంకేతికతల ప్రదర్శనలు, రైతులకు ప్రాక్టికల్ ట్రైనింగ్, పరిశోధన ఆధారిత అవగాహన పెంపొందించాలని కేవీకే అధికారికి సూచించారు. గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రోత్సాహం, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి దిశగా కృషి చేయాలని నాబార్డ్ అధికారికి సూచించారు. ముఖ్యంగా అన్నిశాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఆయా శాఖలకు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని సుస్థిరంగా మార్చడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. పీఎండీడీకేవై పథకం అమలులో జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెట్టాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి అంబికా సోనీ, ఉద్యానశాఖ అధికారి రవికాంత్, పశుసంవర్ధక శాఖ అధికారి మురళీధర్‌రావు, మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్, లీడ్‌బ్యాంక్ మేనేజర్‌మూర్తి, కేవీకే మామ్నూర్ శాస్త్రవేత్త, నాబార్డ్ ఏజీఎం, ఇతర అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపుల నిర్మూలనకు నడుం బిగించిన జయశంకర్‌నగర్ మహిళలు





**జనగామ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

మద్యపాన మహమ్మారిని తరిమికొట్టి, కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా జనగామ మున్సిపల్ పరిధిలోని జయశంకర్‌నగర్ 11వ వార్డులో మహిళా చైతన్యం వెల్లివిరిసింది. స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ ఎనగందుల అనూష కృష్ణ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు, ఆశావర్కర్లు, వార్డు ప్రజలు కలిసి బెల్ట్‌షాపుల నిషేధంపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**- నినాదం...:**

మద్యపానం వద్దు కుటుంబ బాధ్యత ముద్దు అనే నినాదంతో మహిళలు గళమెత్తారు. వార్డు పరిధిలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మద్యానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనూష మాట్లాడుతూ, బెల్ట్ షాపులవల్ల ఎన్నోపేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, వార్డును మద్యరహితంగా మార్చడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. మహిళలందరూ ఐక్యంగా ఉంటేనే ఇలాంటి సామాజిక రుగ్మతలను అంతం చేయగలమని ఆమె పిలుపునిచ్చారు.

# దొంగల ముఠా గుట్టురట్టు- ఇద్దరు నిందితుల అరెస్ట్

**జనగామ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



రాత్రి సమయాల్లో తాళంవేసి ఉన్న ఇండ్లు లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు సభ్యుల అంతర్‌జిల్లా దొంగలముఠాను జనగామ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.4.50లక్షల విలువైన 28.565 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. శుక్రవారం జనగామ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి పండరి చేతన్ వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన గరిపల్లి సత్యనారాయణ (47), గొడుగు నాగరాజు (38) వృత్తిరీత్యా డెకరేషన్ పనులు చేస్తుంటారు. వీరు పగలు పనులు చేసుకుంటూనే, రాత్రి సమయాల్లో దొంగతనాలకు ప్లాన్ చేసేవారు. నిందితుడు సత్యనారాయణపై గతంలో హైదరాబాద్‌లోని ముషీరాబాద్, ఎల్బీనగర్, మల్కాజిగిరి, సిద్దిపేట తదితర ప్రాంతాల్లో పలు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. జనగామ రైల్వేస్టేషన్ పరిసరాల్లో అనుమానాస్పదంగాతిరుగుతున్న వీరిని గస్తీ నిర్వహిస్తున్న ఎస్ఐ ఎం.భరత్ తన సిబ్బందితో కలిసి నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, గుండ్లగడ్డ ప్రాంతంలో వారు ఇద్దరూ చేసిన దొంగతనాన్ని అంగీకరించారని, వారి వద్దనుంచి రెండు బంగారు గొలుసులు 15.674 గ్రాములు, బంగారు ముక్కుపుడక 5.024గ్రాములు రెండుజతల బంగారు చెవికమ్మలు, బుట్టలు 7.867గ్రాములు మొత్తంగా 28.565 గ్రాములు (విలువ సుమారు రూ.4.50 లక్షలు). ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ ఎం. భరత్, క్రైం కానిస్టేబుళ్లు బి.కరుణాకర్, బి.కృష్ణ, ఎన్.సాగర్, కె.అనిల్‌కుమార్, జి.రమేష్, ఎండి.సల్మాన్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

**-పోలీసుల హెచ్చరిక...:**

ప్రజలు ఊర్లకు వెళ్లేటప్పుడు ఇంట్లో విలువైన నగదు, బంగారం ఉంచకూడదని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని జనగామ పోలీసులు సూచించారు. ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే డైల్ 100కు కాల్

## నక్ష పానాదులను పరిశీలించిన అధికారులు

**నర్మెట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే నక్షపానదులను రోడ్డు వేయకుండా రైతులు అడ్డుకుంటున్నారని ఫిర్యాదులు రావడంతో శుక్రవారం స్థానిక సర్పంచ్ మండల అధికారులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్షపానాదులను అడ్డుకోవడం సరికాదని, రైతులను చివరి వ్యవసాయ భావద్దకు వెళ్లేందుకు అనుమతినివ్వాలని అందుకుగాను ప్రభుత్వం ఉపాధిహామీలో రోడ్డు వేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. తహసిల్దార్ అనుమతితో సర్వేజరిపించి ఉపాధిహామీ ద్వారా మట్టి రోడ్డుపోయించడం జరుగుతుందన్నారు. నర్మెట గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు నక్షపానది రోడ్లు మంజూరు సైతం లభించిందని గతంలో రైతులు అడ్డు తగలడంతో పనులు చేపట్టలేకపోయామని ఏపీఓ బీర్శూరి రమాదేవి తెలిపారు. వెల్దండ రహదారిలోని రైతులకు అవగాహన కల్పించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకట మల్లికార్జున్, కార్యదర్శి ఎండి ఖాజా నసీరుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహణ

**పలిమెల,ఏప్రిల్17,ప్రభాత వార్త:**

అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పలిమెల పోలీస్ స్టేషన్ పరిధిలో గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ఈ రోజు విజయవంతంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో తొలి గంట (గోల్డెన్ అవర్)లో తక్షణ సహాయం అందించడం ద్వారా ప్రాణాలను రక్షి ంచవచ్చున్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో మరియు ట్రాక్టర్ డ్రైవర్లు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొని శిక్షణ పొందారు. ప్రాథమిక ఫస్ట్ ఎయిడ్ విధానాలు,




ముఖ్యంగా రక్తస్రావం నియంత్రణ, సీపీఆర్ పద్ధతి, ప్రమాదంలో గాయపడిన వారిని సురక్షి తంగా తరలించే విధానం వంటి అంశాలపై నిపుణులు వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సి న చర్యలు, ట్రామా కేర్‌లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా సీపీఆర్‌పై మాక్ డ్రిల్ నిర్వహించి, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు మరియు ప్రజలు సమన్వయంతో ఎలా స్పందించాలో ప్రాక్టికల్‌గా చూపించారు. ప్రమాదం జరిగిన వెంటనే 100/108 అత్యవసర నంబర్లకు సమాచారం అందించడం ఎంత ముఖ్యమో కూడా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ, గోల్డెన్ అవర్‌లో సమయానికి సరైన సహాయం అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి పౌరుడు ఈ విషయంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేవీపీస్ డైరీ ఆవిష్కరించిన పలిమెల ఎస్సై రమేష్

**డైరీ అందజేసిన కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు పాగె పొట్టయ్య**

**భూపాలపల్లి జిల్లా సహాయక కార్యదర్శి పాగె సంతోష్**

**పలిమెల,ఏప్రిల్17,ప్రభాత వార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామానికి చెందిన కేవీపీస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘము ) భూపాలపల్లి జిల్లా నాయకులు పలిమెల మండల ఎస్సై రమేష్ ని కలిసి వారి చేతుల మీదుగా కేవీపీస్ డైరీని ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా కుల నిర్మూలన కోసం పోరాటాలు చేస్తున్న జిల్లా నాయకులను ఎస్సై రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ సమానత్వం, ఆత్మగౌరవం, కుల నిర్మూలన కేవీపీస్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్ని కులాల వారు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సంఘములో చేరవచ్చని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్టంలో, జిల్లాల్లో, దేశ వ్యాప్తంగా ఈ సంఘము పోరాటం చేస్తుందని, అన్నారు. అనేక విజయాలు ఈ సంఘము సాధించిందని, కులాంతర వివాహితుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని కూడా పోరాటం చేస్తుందని అన్నారు.

## నాలుగు రోజులు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**అసిస్టెంట్ ఇంజనీరింగ్ చంద్రశేఖర్**

**చిట్యాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



మండలంలోని గిద్దె ముత్తారం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కె.వి కాల్వపల్లి లైన్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం నుండి ఈనెల 21 వరకు విద్యుత్తు సరఫరాలో ఉదయం అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఆడెపు చంద్రశేఖర్ తెలిపారు. నేషనల్ హైవే రోడ్డు సైతం వై డైనింగ్ పనులు జరుగుతున్న క్రమంలో నేటి ఉదయం 7:00 నుండి 9 గంటల వరకు వరుసగా నాలుగు రోజులు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు. వ్యవసాయ , గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు గమనించి , విద్యుత్ శాఖకు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీరు ఆడకు చంద్రశేఖర్ కోరారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగులు

**మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:**



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు మధ్యాహ్న బోజన విరామ సమయంలో తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సుబాష్ చంద్రబోస్, సూపరెంట్ సత్యనారాయణ, నేతాజీ, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది. ఈపంచాయతీ కంప్యూటర్ అపరేటర్లు పాల్గోన్నారు..

## ఇద్దరు గంజాయి నిందితుల అరెస్టు

**టేకుమట్ల ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన మాడుగుల ఉదయ్ కుమార్ వీరయ్య (33), కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన ఐలాపూర్ రాహుల్!! స్వామి గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పై గురువారం కేసు నమోదు చేసినట్లు టేకుమట్ల ఎస్సై అమూల్య తెలిపారు. వివరాల ప్రకారం కుందన పల్లి గ్రామానికి చెందిన మాడుగుల ఉదయ్ కుమార్ తన ఇంటి ఆవరణంలో గంజాయి మొక్కలు పెంచుతున్నారని సమాచారం మేరకు. సిబ్బందితో ఉదయ్ కుమార్ ఇంటికి చేరుకోగా అప్పుడే అట్టి గంజాయి మొక్కలకు నీరు పోస్తుండగా పోలీసు వారు అతనిని పట్టుకొని విచారించగా, అతనికి ఇంతకుముందు గంజాయి తాగే అలవాటు ఉందన్నారు. మరో వ్యక్తి వావిలాల గ్రామానికి చెందిన ఐలాపురం రాహుల్ అనే వ్యక్తి తరచుగా గంజాయిని అమ్ముతాడని చెప్పగా, అతని సమాచారం మేరకు రాహుల్ ని అదుపులోకి తీసుకోనీ విచారించగా అతని వద్ద రెండు గంజాయి పొట్లాలు దొరికాయి. కాగా రాహుల్ ప్రతి శుక్రవారం రాఘవ రెడ్డి పేట గ్రామ శివారులో గంజాయి తాగే రహస్య ప్రదేశానికి వచ్చి గంజాయి పొట్లాలు ఇస్తుంటాడని అన్నారు. ఉదయ్ కుమార్ కూలి పని చేసుకునేవాడు. ఎక్కువ ధరతో గంజాయిని కొనుగోలు చేసే డబ్బులు అతని దగ్గర లేనందున. స్వయంగా అతని ఇంటి వద్దనే గంజాయి మొక్కలు పెంచుతున్నారు. అట్టి మొక్కలను పంచుల సమక్షంలో పీకి వేసి సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టేకుమట్ల ఎస్ఐ అమూల్య తెలిపారు.

## గోల్డెన్ అవర్ లో అందించే సాయమే ప్రాణదానం

**సి.ఐ. మల్లేష్**

**చిట్యాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త;**



రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి గంట సమయం గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని, ఆ సమయంలో బాధితులకు అందించే తక్షణ సహాయం ప్రాణాలను కాపాడుతుందని చిట్యాల సి.ఐ. మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ఖి ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రెనింగ్ఖి ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.ఐ. మల్లేష్ హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు స్థానిక ప్రజలు సమన్వయంతో ముఖ్య భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక చికిత్స ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు ప్రాథమిక చికిత్స ఎలా అందించాలనే అంశంపై అవగాహన కల్పించారు. ప్రమాద స్థల నిర్వహణ ప్రమాద స్థలంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ బాధితులను సురక్షి తంగా వాహనాల నుండి బయటకు తీసే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఎమర్జెన్సీ కాల్స్ (100/112) అందిన వెంటనే స్పందించి, వేగాన్ని పెంచాలని, గతంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటూ మెరుగైన సేవలందించాలని సూచించారు. రాష్ట్ర పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయం భవిష్యత్తులో రహదారి భద్రతను మెరుగు పరుస్తాయని, అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీకాంత్ , వైద్య బృందం, ఎస్.ఐ3 ఈశ్వరయ్య, పోలీస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లిలో సిపిఆర్ ప్రక్రియపై అవగాహన

**గుండెపోటు సమయంలో ప్రాథమిక చికిత్స కీలకం**

**ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చిన 108 సిబ్బందిపాల్గొన్న ఎస్సై ముప్పు సురేష్ మరియు పోలీస్ సిబ్బంది**

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 17:**



ఆకస్మికంగా గుండె పోటుకు గురైన వ్యక్తికి తక్షణమే సిపిఆర్ అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి కాపాడ వచ్చని మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు, పోలీస్ సిబ్బందికి సిపిఆర్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయని, ఆపదలో ఉన్న వారికి ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు చేసే ఈ ప్రాథమిక చికిత్స ఎంతో కీలకమని వివరించారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేయడంపై కనీస అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి మూగల రాజు, పైలెట్ కటుకూరి శ్రీనివాస్ కలిసి సిపిఆర్ ఎలా చేయాలి, ఛాతీపై ఎంత ఒత్తిడి కలిగించాలి అనే విషయాలపై డెమో ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అరుణ్ కుమార్, హోంగార్డు రవికుమార్, స్థానిక యువకులు మరియు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారుల పై ఉన్న డబ్బాలను వెంటనే తొలగించాలి

**పార్కింగ్ స్తలం లేక నిత్యం ట్రాఫిక్ జామ్**

**బహిరంగ మలమూత్ర విసర్జనతో**

**నరకయాతన పడుతున్న ప్రజలు**

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ హెచ్చరిక**

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 17:**



మండల కేంద్రంలోని రెండు వైన్ షాప్ లకు ప్రభుత్వం లైసెన్స్ మంజూరు చేయగా, అట్టి రెండు వైన్ షాప్ ల యజమానులు సిండికేట్ గా మారి, లాభార్జనే ధ్యేయంగా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎక్కువ ధరలకు గ్రామాలలోని బెల్ట్ షాపులకు మద్యంను విక్రయిస్తున్నారు. వైన్ షాపుల వద్ద పార్కింగ్ స్థలం లేక ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ చాట్ల విజయ మండిపడ్డారు. శుక్రవారం పాలకవర్గంతో కలిసి షాపుల వద్ద నిరసన తెలిపారు. సౌకర్యాల లేమి షాపుల వద్ద మరుగుదొడ్లు లేక బహిరంగ విసర్జనతో దుర్వాసన వస్తోందని, ప్రజలు నరకయాతన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదని, తక్షణమే పార్కింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్డు పక్కన ఉన్న డబ్బాలను వెంటనే తొలగించాలని యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు వార్డు సభ్యులు మల్సాని రాజేశ్వర్ రావు, చిలుకమారి శ్రీనివాస్, అర్షం మహేష్, బండారి కుమార్ మరియు పంచాయతీ సెక్రెటరీ దాస్యం నరేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

నర్సింహులపేట,ఏప్రిల్17 ప్రభాతవార్త

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలుపరచాలని నర్సింహులపేట తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారులు మరియు ఉపాధ్యాయ కార్మిక



పెన్షనర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఎర్ర పూర్ణ చందర్,విష్ణువర్ధన్ రెడ్డి,క్రాంతి కుమార్,కొండ సంజీవ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. రెవిన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ రమేష్ బాబు కు భోజన విరామ సమయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని,13వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో విడుదల చేసి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని,పెన్షనర్లకు ఇవ్వాల్సిన హామీ ప్రకారం ఆరోగ్య కార్డులను కూడా ప్రకటించి డిమాండ్ల నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, సుధాకర్,యాకూబ్ పాషా,రమేష్,రాధిక,కిరణ్,అఖిల్ శేఖర్,మోహన్, శ్రీనివాస్, మహిపాల్,బాలాజీ తదితరులు ఉన్నారు.

## క్షయ వ్యాధి రహిత సమాజంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

నరసింహుల పేట ఏప్రిల్ 17 ప్రభాతవార్త

క్షయ వ్యాధి రహిత సమాజంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముంగిమడుగు గ్రామంలో టీబీ భారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామంలో క్షయ నిర్ధారణ ఎక్స్రే పరీక్షలు నిర్వాణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో క్షయ వ్యాధి లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని క్షయ



వ్యాధి నిర్ధారణ కోసం లక్షల రూపాయల విలువైన హ్యాండిల్ ఎక్స్రే డిపరికరాన్ని జిల్లాలోకి పంపించడం జరిగిందని దీనిలో భాగంగా జిల్లాలో క్షయవాది ఐరిస్కు గ్రామాలను ముందస్తుగా ఎంపిక చేసిన గ్రామాలలో స్క్రీనింగ్ పరీక్షలు హెచ్ఐవి రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ పరీక్ష ద్వారా వ్యాధి లక్షణాలను తొలుత తెలుసుకోవడం చాలా సులువమన్నారు వ్యాధి నిర్ధారణ అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొంతు శారద డాక్టర్ కవిత ఉపసర్పంచ్ మహేష్ క్షయ వ్యాధి డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీలిమ పిపిఎం కోఆర్డినేటర్ వంగ అశోక్ నోడల్ సూపర్వైజర్ చలపతిరావు ల్యాబ్ టెక్నీషియన్ సందీప్ మమత విజయేందర్ అరుణ నాగలక్ష్మి ఆశాలు రజిత రసూల్ బి ముత్యం సుజాత ఉమా

## రైతులకు రాయితీపై జిప్సం వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

నరసింహుల పేట ఏప్రిల్ 17 ప్రభాతవార్త

రైతులకు రాయితీపై జిప్సం అందజేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలసిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు.

## విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నెల్లికుదురు ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు అన్ని కుల సంఘాలు,యువజన సంఘాలు,పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తూళ్ళ



వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక సర్పంచ్ కొండా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ పేద కుటుంబంలో జన్మించినా ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించాడని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎదగాలన్నారు, చదువుకోవాలని జిజ్ఞాస ఉంటే పేదరికం అడ్డు రాదని నిరూపించిన మహనుభావుడు అంబేద్కర్ అని అన్నారు కొంతమంది అవగాహన లేమి తో ఆయన్ని దళితులకే పరిమితం చేశారని ఆయన అందరివాడు అన్నారు విగ్రహ ఏర్పాటు కొరకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా గ్రామస్తుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని నిర్వహణ కమిటీకి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తిరుపతి చారి, రవి, దామోదర్ రెడ్డి, నరేందర్, వివేక్, వేణు కుమార్, శ్రీనివాస్ రెడ్డి, హరీష్,మధు,మల్లయ్య,సోమయ్య, రామచంద్రు, అంజయ్య,సత్తయ్య,హరీష్,వెంకన్న, నారాయణ, మల్లయ్య,వెంకన్న, శ్రీకాంత్,చిన్న వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

నెల్లికుదురు ఏప్రిల్ 17 ప్రభాతవార్త :

పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసిల్దార్ చందా నరేష్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా పిఆర్టియు, అధ్యక్షులు నరసింహారెడ్డి, టి పి టి ఎఫ్ బాధ్యులు యాకయ్య, డిటిఎఫ్ అధ్యక్షులు రాజు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, ఎస్ టి యు టి ఎస్ బాధ్యులు రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని మూడు సంవత్సరాలుగా పేరుకుపోయిన బకాయిలు పూర్తి చేయడానికి వెంటనే 13వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని రెండవ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ రెండు లోపు అమలు చేయాలన్నారు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, కొత్త వెంకటేశ్వర్లు, మధుబాబు, విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు





# తొర్రూరు వార్త

## కొత్తగూడలో హనుమాన్ ఉత్సవాలు

కొత్తగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హనుమాన్ ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలకు సంబంధించి హనుమాన్ స్వాములు స్థానిక ఎస్ ఐ రాజ్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల



21న హనుమాన్ ఉత్సవ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం, 22న మండలకేంద్రంలో హనుమాన్ నగర సంకీర్తన వైభవంగా నిర్వహించనున్నారు. భక్తుల కోలాహలం, భజన కీర్తనలతో ఈ కార్యక్రమం కనువిందుగా సాగనుంది. భక్తిభావంతో నిర్వహించే ఈ వేడుకల్లో ప్రజలు దరూ పాల్గొని విజయవంతం చేయాలని, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గంగాపురపు బిక్షపతి, కల్లూరి కృష్ణ చారి, నాగబెల్లి శోభన్ గట్ల శ్రీను, గూడూరు దుర్గాప్రసాద్, ప్రశాంత్, కిరణ్, బొక్క ప్రశాంత్ పాల్గొన్నారు.

## వసతి గృహాలను బలోపేతం చేయాలి డిడి దేశిరాం నాయక్

కొత్తగూడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా బడిబాటను విజయవంతం చేసి గిరిజన సంక్షేమ శాఖలోని ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలలను, వసతిగృహాలను బలోపేతం చేయాలని డిడి దేశిరాం నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏటిడీవోలు, పి ఎమ్ ఆర్ సి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఎస్ సి ఆర్ పిలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి గిరిజన సంక్షేమ వసతి గృహాలలో, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేలా కృషి చేయాలని, ఈనెల 20 నుండి 26 వరకు జరిగే సంక్షేమ వారం లో రోజు వారి అన్ని కార్యక్రమాల గురించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, బడి బాటను విజయ వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటిడీవోలు భాస్కర్, ఉపేందర్ ఏ సి యం రాములు జిసిడిఒ విజయ



స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార్, డిఆర్పి శ్రీకాంత్ జూనియర్ అసిస్టెంట్ సోమని, స్థానిక హెచ్ ఎం ఆదిలక్ష్మి, వివిధ పాఠశాలల హెచ్ ఎం లు, హెచ్ డబ్ల్యు ఓ లు, ఎస్సిఆర్పీలు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలి

కేసముద్రం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి, డిటిఫ్ అధ్యక్షుడు కీర్తి నాగయ్య, యుటిఎఫ్ అధ్యక్షుడు భూక్య శ్రీను, టీ పస్ అధ్యక్షుడు రాజు, టి ఆర్ టి యు నాయకుడు సత్యనారాయణలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ పిలుపు మేరకు కేసముద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు అన్ని సంఘాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భ ంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించి నప్పటికీ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం,ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిపెండింగ్లో ఉన్న డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట్రాం నర్సయ్య తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల నాయకులు నరసింహ రాజు, బి మదన్మోహన్, కళ్యాణ్ కుమార్, బందెల రాజు, వీసం నర్సయ్య, ఊట్కూరు ప్రణయ్ కుమార్, అరుణ్ కుమార్, మేరుగు శ్రీనివాస్, రాజన్న,నర్సింహా స్వామి ముదిగిరి సదయ్య, జి శ్రీనివాస్, బొల్లెద్దు చందర్, టి రమేష్ , అప్పాల నాగరాజు, రామ్ చందర్ కే . శ్రీనివాస్, సారం సుధాకర్, కపిల్,కత్తి శ్రీశైలం, కుర్నా హరినాథ్, విజయ్,నాయుడు,కే.రమేష్. గంగుల శ్రీనివాస్, బద్రా సింగ్,భద్రు, స్వప్న, పలు శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా జనగణన డ్యూటీలు

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

త్వరలో నిర్వహించబోయే జనగణనకు సంబంధించి మండలంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామక ప్రక్రియ అస్తవ్యస్తంగా జరిగిందని, తప్పుడు సీనియారిటీ లిస్టులతో జూనియర్లకు డ్యూటీలు కేటాయించారని టిజిటిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంగోతు ధర్మనాయక్ ఆరోపించారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాల భాధ్యులు, సంబంధిత అధికారులు సహకారంతో సీనియర్ ఉపాధ్యాయులను కాదని జూనియర్ ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లుగా నియమించారన్నారు. జనగణన విధులను సీనియర్లకు మాత్రమే అప్పగించాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాలను పక్కన పెట్టి ఒకరిద్దరు ఉపాధ్యాయ సంఘాల భాధ్యుల మాటలను విని జూనియర్ ఉపాధ్యాయులకు డ్యూటీలు వేసారని, వీటిని వెంటనే రద్దు చేసి విద్యాశాఖ ద్వారా సీనియారిటీ జాబితాలు తెప్పించుకొని తిరిగి డ్యూటీలు కేటాయించాలని, లేకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## ఈనెల 19న ఇంటర్ ప్రవేశ పరీక్ష

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష రాయదలచుకున్న విద్యార్థులు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల వెబ్‌సైట్ నందు తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ఉద్యోగ సంఘాల జెఏసి ఆందోళన

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యోగ సంఘాల జెఏసి పిలుపు మేరకు శుక్రవారం మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు స్థానిక తహసిల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ నాగభవానికి వినతిపత్రం అందజేసారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని, ఉద్యోగుల పట్ల చిన్నచూపును ప్రదర్శిస్తున్నారని జెఏసి నాయకులు ఆరోపించారు. తమ పోరాటాలను ఉధృతం చేయకముందే ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకొని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు.

## హామీలను అమలు చేయాలి

కొత్తగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలుగా అమలు చేయకపోవడంపై శుక్రవారం టీజీఈజెఏసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తహసీల్దార్ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా చైర్మన్ నెల్లూట్ల భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ అమలు చేయకపోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అసంతృప్తికి గురైనారని, జూన్ 2 తారీకు లోపు ప్రధానమైన డిమాండ్లు పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51శాతం ఫిట్మెంట్తో అమలు చేయాలని, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులను ఇవ్వాలని, సి పి ఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల సాంబయ్య, వాసం .వీరస్వామి, ఈ .చంద్రయ్య, ఎస్.కృష్ణ, పి. రామచందర్, టీ. రమేష్, నరసింహారావు, చాట్ల. పొట్టయ్య, జె.జమ్మేలాల్, కల్తీ.ఎల్లయ్య, పులుసుని సాంబయ్య పాల్గొన్నారు.




## మినీ గురుకులం దరఖాస్తు చేసుకోవాలి

కొత్తగూడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మండలంలోని గోవిందపురంలో ఉన్న గిరిజన మిని గురుకులంలో 1వ తరగతి లో 30 సీట్లు 5వ తరగతిలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని జిల్లా గిరిజన కోఆర్డినేటర్ పి రత్నకుమారి తెలిపారు. సీట్ల కేటాయింపులో కొత్తగూడ, గంగారం ఉమ్మడి మండలాలకు చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని మిగత వారికి రెండో ప్రాధాన్యత ఉంటుదని తెలిపారు. మిని గురుకులంలో నేరుగా ఈనెల 20 నుండి దరఖాస్తులు చేసుకోవాలని, వచ్చే నెల 5న ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం సంప్రదించాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించండి

గంగారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు గంగారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉపాధ్యాయులు నిరసన తెలియజేసి తహసిల్దార్ కు నితిపత్రం అందజేశారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న



ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ,ఉపాధ్యాయుల, రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డులు వెంటనే విడుదల చేసి మే ఒకటో తేదీ నుంచి అమలయ్యేలాగా చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సెప్టెంబర్ 2004 కంటే ముందు నోటిఫికేషన్ విడుదలై తర్వాత నియామకం కాబడిన వారికి పాత పెన్షన్ పునరుద్దరించాలని, ఇతర పెండింగ్ సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకల, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ , శ్రీనివాస్, లక్ష్మి మ నారాయణ, సారంగపా ణి, సైదులు, రమేష్, సహస్ర, వీరాస్వామి,నాయక్ , వెంకటేశ్వర్లు,స్వామి పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అవకాశం కల్పించాలి

కేసముద్రం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి, ఎన్ఎస్యుఐ మాజీ జిల్లా



అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ తనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం ఆమెను కలిసి తన వినతి పత్రాన్ని అందజేశారు. ఆయనతో పాటు ఎన్ఎస్‌యూఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అనులేఖ బూస కూడా ఉన్నారు. తాను పార్టీ కోసం చేసిన సేవలను చరణ్ గౌడ్ వారిద్దరికీ ఈ సందర్భంగా వివరించారు. పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకులకు తగిన గుర్తింపు దక్కేలా చర్యలు తీసుకుంటామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చినట్లు చరణ్ గౌడ్ తెలిపారు.

## అంగన్వాడీ సెంటర్ లో దుస్తులు పంపిణీ

గంగారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త



మండలంలోని వంగ్రిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ తన సొంత ఖర్చులతో అంగన్వాడీ




## డయాలసిస్ సెంటర్ మంజూరు పట్ల హర్షం

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గూడూరు సిహెచ్‌సిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం పట్ల కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు గూడూరులో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన కిడ్నీ వ్యాధి బాధితులు డయాలసిస్ కొరకు



నర్సంపేట, వరంగల్ ప్రాంతంలోని ప్రైవేటు ఆసుపత్రులకు వ్యయప్రయాసలకోర్చి వెళ్లాల్సి వచ్చేదని, కిడ్నీ బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గూడూరు సిహెచ్‌సికి డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేయించి మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ఏజెన్సీ వాసులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి శివరాత్రి సంపత్, వాంకుడోతు కొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, ఎండి రసూల్, రాసమల్ల యాకయ్య, మాదాసు రమేష్, రాజేష్, రాజేందర్, రాములు పాల్గొన్నారు.

## నేడు మరో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

గూడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మొక్కజొన్న రైతుల రద్దీ దృష్ట్యా గూడూరు మండలానికి మరో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ మంజూరు చేసింది. ఈమేరకు శుక్రవారం సంబంధిత ఉత్తర్వులను కూడా జారీ చేసారు. ఇంతకుముందు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఒకేఒక మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా మండల వ్యాప్తంగా పెద్ద మొత్తంలో మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రానికి తరలించారు. రోజురోజుకు మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రానికి తరలించే రైతుల సంఖ్య పెరుగుతుండడంతో కొనుగోలు కేంద్రం నిర్వహించే ప్రాంతంలో స్థలం లేక రైతులు తాము తరలించిన మొక్కజొన్నలను ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ ఆరబోసి కాంటాల కోసం నిరీక్షిస్తున్నారు. ఇళ్ల వద్ద ఆరబెట్టకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్నలను తరలించే రైతులు నిర్దేశిత తేమశాతం వచ్చే వరకు ఆరబెట్టి క్షణక్షణం భయంభయంగా నిరీక్షిస్తున్నారు. పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాటి నుండి శుక్రవారం వరకు 25 వేల పైచిలుకు బస్తాలు మాత్రమే ఖరీదు చేసినట్లు తెలుస్తున్నది. ఇంకా పెద్ద మొత్తంలోనే మొక్కజొన్నల రాశులు పోసి రైతులు కాంటాల కొరకు ఎదురు చూస్తున్నారు. కాగా మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో పలు విజ్ఞాపనల మేరకు మార్క్‌ఫెడ్ వారు అదనంగా మరో కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయగా దానిని కూడా పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలంలో కొల్లాపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 18న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.



# చెట్లను పెంచాలి.. ప్రకృతిని కాపాడాలంటున్న ప్రభుత్వం

**-మానుకోటలో ప్రభుత్వ స్థలంలోని చెట్లను కూల్చిన ప్రైవేట్ వ్యక్తి**

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోనే ఘటన**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల ధనాన్ని వెచ్చించి మొక్కలను పెంచి వాటి సంరక్షిస్తుంటే మహబూబాబాద్‌లో మాత్రం దానికి విరుద్ధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రక్కన ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో ఉన్న చెట్లను ఒ ప్రైవేట్ వ్యక్తి జెసిబి సహాయంతో నెలమట్టం చేయడంతో ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సాక్షాత్తు ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో చెట్లను తొలగిస్తుంటే అధికారులు చూస్తుఉండడం వెనుక మతలాబు ఎంటనే పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వాల్ట చట్టం-2002 ప్రకారం చెట్లను తొలగించాలంటే సంబంధిత శాఖ నుండి అనుమతి తీసుకోవాలి అనివార్య పరిస్థితుల్లో ఒకచెట్టును తొలగించాల్సి వస్తే రెండు మొక్కలను నాటి వాటిని వృక్షాలుగా మార్చాలని చట్టం అమలులో ఉన్నప్పటికీ చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ స్థలంలోకి ఒ ప్రైవేట్ వ్యక్తి ఏకంగా జెసిబిని తీసుకొచ్చి కొన్ని చెట్లను మధ్యకు ఖండించగా మరికొన్ని చెట్లను పూర్తిగా నెలమట్టం చేయడం చర్చనీయాంశమైంది. తక్షణమే సదరు ప్రైవేట్ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

-ఏడిఏని వివరణ కొరగా చెట్లను తొలగించలేదని చిన్నచిన్న కొమ్మలను తొలగించారని సదరు ప్రైవేట్ వ్యక్తికి వత్తాసు పలుకడం గమనార్హం. ప్రైవేట్ వ్యక్తులు జెసిబితో ప్రభుత్వ స్థలంలోకి ఎలా వచ్చారని అడుగగా పొంతనలేని సమాదానాలు చెప్పారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాటారం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. సభకు భారీ సంఖ్యలో జనం వచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

-క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ...

సభా ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ రాహుల్ శర్మ వేదిక నిర్మాణం, ప్రాంగణంలో బారికేడ్ల ఏర్పాటు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా గ్యాలరీల విభజన వంటి అంశాలను స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్యంగా సభా వేదిక వద్ద విద్యుత్ సరఫరా మరియు లైటింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యుత్ శాఖ అధికారులకు మరియు ఈవెంట్ ఇన్చార్జిలకు సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సభకు వచ్చే వారికి తాగునీరు మరియు షేడ్స్ (నీడ) సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

-సమగ్ర సమీక్ష...

అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి కావాలని, ఎప్పటికప్పుడు శాఖల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి అధికారి తమకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, కాటారం తహసీల్దార్ ఏ.నాగరాజు, మండల పరిషత్ అధికారి అద్దూరి బాబు, విదునయత్ శాఖ డిఈఈ నాగరాజు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, విద్యుత్ శాఖ ఏఈఈ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాల మేరకు భార్యకు భరణం చెల్లించాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ**

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్17,ప్రభాతవార్త:**



కోర్టు ఆదేశాల మేరకు భార్యకు భర్త భరణం చెల్లించాలని లేని యెడల శిక్ష తప్పదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శుక్రవారం సబ్‌జైల్‌ను సందర్శించి జైలులో వసతులు, ఖైదీల స్థితిగతులు, వంటశాలను, బ్యారక్‌లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో భార్యకు భరణం చెల్లించక పోవడంతో జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీతో మాట్లాడి తప్పనిసరిగా భృతి చెల్లించాలని లేని యెడల శిక్ష తప్పదని తెలిపారు. ఫోక్సో, గంజాయి వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారికి సాధారణంగా బెయిల్ లభించదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని తహశీల్దారుకు వినతి

**బయ్యారం,ఏప్రిల్17,ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసి పిలుపుమేరకు శుక్రవారం పిఆర్‌టియు టిఎస్ బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జిలు ధరించిన నిరసన వ్యక్తం చేసి తహశీల్దారు నాగరాజుకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాఖ మండల అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లును తక్షణమే చెల్లించాలని, పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్, గాయత్రి, సుధాకర్, సునిత, పల్లవి, రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిమ్మ సుదర్శన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా లా ఫ్యాకల్టీ ఔట్ రీచ్ ప్రోగ్రాంను ఆర్టీవో జంక్షన్ సమీపంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, వరంగల్ ఈస్ట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిమ్మ సుదర్శన్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మధు, డా.యశోలత, డాక్టర్ మాధవి, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి టెక్నికల్ ఫెస్ట్ లు దోహదపడతాయి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో సృజనాత్మకతను ప్రోత్సహించడంలో సమగ్ర అభివృద్ధికి టెక్నికల్ ఫెస్టులు దోహదపడతాయని" కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయు ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య రమణ నిర్వహించబడుతున్న జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్ "ఏథెరా-2026" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సాంకేతిక, సాంస్కృతిక క్రీడా కార్యక్రమాల సమ్మేళనంగా రూపుదిద్దుకున్న ఈ ఉత్సవం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్ర మాట్లాడుతూ తరగతి గదులకు పరిమితం కాకుండా ఫెస్టులలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రత్యేక అతిథిగా ఎన్ఐటికి చెందిన ప్రొఫెసర్ పి.శ్రీహరిరావు విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమ కన్వీనర్లు డా. చి.రాధిక, డా.ఎం.డి. ఆసిం ఇక్బాల్, డా.కె.సుమలత, డా.వి.మహేందర్, డా.ఎన్.సత్య ప్రసాద్, డా.కె.శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు.



# యూనివర్సిటీ పీజీ కాలేజ్ లో స్వచ్ఛభారత్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**




ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ క్యాంపస్‌లో ఉన్న చెత్తను తొలగించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని పేరుకుపోయిన చెత్తను తీసివేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిర్మల మాట్లాడుతూ చదువుకున్న విశ్వవిద్యాలయం ఆహ్లాదకరంగా ఉన్నప్పుడే విద్యార్థికి ప్రశాంత దొరకుతుందన్నారు. ఈ స్వచ్ఛభారత్ ప్రోగ్రాంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిరంజన్, డాక్టర్ రవీందర్, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ మల్లేష్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ వీరేందర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ రాంబాబు, డాక్టర్ దేవజీనాయక్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సరిత, రజిత, డాక్టర్ నవీన్, డాక్టర్ శంకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**చిన్నగూడూరు,ఏప్రిల్17,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ టీజీఈజేసి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసి తహశీల్దారుకు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ, గ్రామ పరిపాలన అధికారులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కు అవమానం

**సిబ్బంది సమక్షంలో కంటతడి పెట్టిన ఎంపిడిఓ**
**పని పాట లేని మినిస్టీరియల్ సిబ్బంది బ్లాక్ మెయిల్**
**వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగులు ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులు**
**కలెక్టర్ సంఘటనపై విచారణ జరపండి ఉద్యోగుల విజ్ఞప్తి**



**తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో పని పాట లేని కొందరు మినిస్ట్రీరియల్ సిబ్బంది ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజును కంట తడి పెట్టించిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. కాసులకు కక్కుర్తికి అలవాటు పడ్డ వారు ప్రస్తుతం జరిగిన వార్డు సభ్యుల శిక్షణకు వచ్చే డబ్బులను కూడా మింగేందుకు ఎంపిడిఓ అడ్డు పడతారనే ఉద్దేశంతో వారి వ్యూహాత్మకంగా ఓ పంచాయితీ కార్యదర్శి ద్వారా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది సమక్షంలో ఏకవచనంతో ఏకపక్షంగా ఏడిపించగా ఆయన బాధతో మండల పరిషత్ సిబ్బంది కూడా వారికే మద్దతు తెలుపుతారా అని వ్యాఖ్యానించగా ఎంపిడిఓకు మద్దతు తెలపక పోగా మా మినిస్ట్రీరియల్ సిబ్బందిని అనుమానిస్తారా, అవసరమైతే మేము సామూహికంగా సెలవు పెడతామని పని పాట లేకుండా తిరిగపే ఓ డిప్టేషన్ ఉద్యోగి కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల డబ్బులు కాజేసి, మూడు అగ్రిమెంట్లు కోల్పోయిన మరో ఉద్యోగి బెదిరించిన సంఘటన మండల పరిషత్ చరిత్రలో జరగడం ఇదే తొలిసారి. వారు అంతటితో ఆగకుండా ఒకరిద్దరు కాంగ్రెస్ నాయకులకు ఫోన్ చేసి ఈ ఎంపిడిఓ ఉంటే ఇబ్బందవుతోంది.. ఎమ్మెల్యేకు చెప్పి ట్రాన్స్‌ఫర్ చేయించండి అని, బ్రోకర్ పనుల స్థాయికి వచ్చారంటే వీరి పనితీరు ఏ విధంగా ఉందో అర్ధమవుతోంది. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఓ మహిళా ఉద్యోగి ఉండగా పెనుబల్లి మండలం, తాళ్ళ పెంట జిల్లా పరిషత్ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌ను తల్లాడకు ఏడాదిన్నర క్రితం డిప్టేషన్‌గా వచ్చారు. ఆయనకు కార్యాలయంలో సీటు ఉండదు. సిబ్బంది ఎవరైనా అడ్డు తగిలితే సరెండర్ చేయిస్తానని బెదిరించే పరిస్థితి రావడం చూస్తే మండల పరిషత్ కార్యాలయంలో ఏమి జరుగుతోంది అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. దాదాపు నెలకు లక్ష రూపాయల వరకు వేతనం తీసుకుంటూ రోజుకు వంద రూపాయల పని కూడా చేయడం లేదంటే ఎంపిడిఓ కూడా అతనిని ఎందుకు ప్రశ్నించడం లేదో అంతుపట్టని ప్రశ్నగా మిగిలింది. ఇంత జరుగుతున్నా పంచాయతీ రాజ్ అధికారులు ఎంత నిద్రావస్థలో ఉన్నారో అర్ధమవుతోంది. ఇలాంటి వారిని పంచాయతీ రాజ్ మినిస్ట్రీడియల్ అసోసియేషన్ ప్రోత్సహిస్తే మిగిలిన సంఘాలు పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మరో ఏడాది లోపు పదవీ విరమణ చేసే ఎంపిడిఓను అవమానపరిచిన మినిస్ట్రీరియల్ సిబ్బందికి ఉన్న సంఘం ఎంపిడిఓలకు సంఘం లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎన్నికల సమయంలో తల్లాడ పంచాయితీలో పనిచేసే సిబ్బందితో వెట్టిచారికి చేయించి వారికి ఎన్నికల డబ్బులు ఇవ్వకపోగా భోజనం కూడా పెట్టకుండా వెళ్ళగొట్టిన సంఘటన మర్చిపోకముందే వార్డు సభ్యుల శిక్షణకు వచ్చే డబ్బులతో పాటు త్వరలో జరిగే ఎంపిటిసి ఎన్నికల్లో కూడా డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకుని ఎంపిడిఓను ఎలాగైనా భయంతో బెదిరిస్తే ఆయన బదిలీ చేయించుకుంటారని వ్యూహంలో భాగంగా ఇటీవల్లే కల్లూరు ఎంపిఓ ఇంఛార్జిగా విధులు నిర్వహిస్తున్న అధికారి కూడా ఇందులో భాగస్వామ్యం ఉన్నట్లు సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు.

**వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటాం...**

వారం రోజుల వ్యవధిలో ఇద్దరు పంచాయితీ రాజ్ ఉద్యోగులు మానసిక వేధింపులతో పాటు తోటి ఉద్యోగుల ముందు అవహేళన చేయడంతో పాటు అవసరమైతే మినిస్ట్రీరియల్ సిబ్బంది మీకు మద్దతు తెలపం అని చేసిన వ్యాఖ్యలపై మేము ఆత్మహత్య చేసుకుంటామని ఇద్దరు ఉద్యోగులు వ్యాఖ్యానించిన సంఘటన భవిష్యత్తులో ఎటు దారి తీస్తుందో నని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ ఉద్యోగి అయితే నేరుగా రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించిన సంఘటన సహచర ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తపరుస్తోంది. తల్లాడ మండల పరిషత్‌లో ఇలాంటి సంఘటనలు తల్లాడ మండల వ్యవస్థ అమలయ్యాక ఇదే తొలిసారి. జిల్లా కలెక్టర్ తల్లాడ మండల పరిషత్‌లో జరుగుతున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మరిన్ని పునరావృతం అవుతాయని మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాఠశాల అభివృద్ధికి డా.సి.నరేందర్‌రెడ్డి సహకారం అభినందనీయం



**బచ్చన్నపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న కల్నల్ డాక్టర్ సి. నరేందర్ రెడ్డి సహకార అభినందనీయం అని ఎంఈవో వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కొంతం చంద్రకళ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల దబ్బగుంటపల్లిలో చిర్రసాయిరెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో రూ.1.50లక్షల ఖర్చుతో ఆరు మరుగుదొడ్ల మరమ్మత్తు, పునరుద్ధరణ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్ట్ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మరుగుదొడ్ల సదుపాయం వ్యక్తిగత గౌరవం, భద్రత ఆత్మగౌరవంతో కూడిందని, మరుగుదొడ్లు లేకపోవడంవల్ల విద్యార్థిని విద్యార్థులు మూత్ర సంబంధ వ్యాధులకు గురవుతున్న విషయంపై సుప్రీంకోర్టు 2012లోనే బాలబాలికలకు విడిగా పనిచేసే మరుగుదొడ్లు ఉండాలని ఆదేశించిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం అమీర్, దీక్షిత, మమత, పద్మ, గ్రామస్తులు కొంతం స్వామి, రాజిరెడ్డి, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన నాగపురి కిరణ్



**బచ్చన్నపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన బెల్లంకొండ సంధ్యకు 30వేల చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్. శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు సానిక రాజును పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన లైన్ మెన్ తిరుమలరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా సందీప్, తమ్మడపల్లి గ్రామసర్పంచ్ బెజాడి సిద్ధులు, ఉప సర్పంచ్ నాగరాజు, ఇటుకాలపల్లి గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలరాజు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దలగుట్ట టెంపుల్ మాజీ చైర్మన్ గాలికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో ధర్నా

**తల్లాడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**



ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఏర్పడిన జేఏసి పిలుపులో భాగంగా శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 5 డిఏలు పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని రింగ్ రోడ్డు సెంటర్ నుండి ఉపాధ్యాయులు ర్యాలీగా వచ్చి వినతిపత్రం సమర్పించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళా ఉపాధ్యాయులు కూడా తరలిరాగా, వారికి సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, నాయకులు ఉంగారల వెంకటేశ్వరరావు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, అద్దంకి గోపాలకృష్ణ, షేక్ లాల్ సయ్యద్, తాళ్ళూరి శ్రీనివాసరావు, కుంచం రామకృష్ణారావు, మండేపూడి లక్ష్మయ్య, తిరుపతిరెడ్డి, రంగారావు పాల్గొనగా శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు సంఘీభావం తెలిపారు.

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని బచ్చన్నపేట తహసీల్దారు ఐ.హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. టిజిఈ జేఏసీ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలలో జిల్లా కేంద్రాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ ప్రధాన సమస్యలైన పిఆర్సి విడుదల, పెండింగ్ బకాయిల విడుదల, సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు రిటైరు అయిన ఉద్యోగ, పెన్షన్ బకాయిలు విడుదల చేయ నందుకు, 61సంవత్సరం పైబడిన వారసులకు ఉదోగ్యం కల్పంచలని నిరసనగా టిజి జేఏసీ పిలిపుమేరకు రెవెన్యూ ఆధ్వర్యంలో ఎమ్మార్వో హుస్సేన్‌కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో డిటి శంకర్, జూనియర్ అసిస్టెంట్ యాకయ్య, ఎఆర్ఐ వంశీకృష్ణ, ఎంఆర్ఐ మున్వర్, జిపిఓలు సూర్య ప్రకాష్, కమలకర్, శ్రీనివాస్, ఝాన్సీ, శ్రీలత్, యాకన్న, అనిల్ కుమార్,వెంకటస్వామి, సరిత, రాజపోషయ్య, రికార్డు అసిస్టెంట్ రజిత, విఎఆర్‌లు వనజ, సంపత్, రాములు, కనకకేష్, కనకయ్య, మహేష్ అటేండర్లు నాగమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



**తరిగొప్పుల ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జెయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎదురుకొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎండి మోసిన్ ముస్తపాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా దీర్ఘకాలికంగా రాష్టంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేదంటే పోరాటం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్, టీపీటీఫ్, యుటిఎఫ్, డీటీఎఫ్ సంఘాల జిల్లా, మండల నాయకులు కొయ్యడ శ్రీరాములు, బత్తుల నరేందర్, తుమ్మ శ్రీధర్‌రెడ్డి, బొంపెల్లి సంతోష్ కుమార్, రేసు నాగార్జునరెడ్డి, ఆవుల అమర్నాథ్, ప్రవీణ్ గంగుల, తాటికొండ పెద్దన్న, కందుల నరహరి, యూసుఫ్‌పాషా, ఖాదర్‌పాషా, రాళ్లబండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులు కాపాడడం ప్రతీపౌరుడి బాధ్యత

**బచ్చన్నపేట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాద బాధితులను కాపాడడం ప్రతీపౌరుడి ప్రాథమిక బాధ్యత అని సిఐఅబ్బయ్య అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు సిపిఆర్ చేసే పద్ధతిని వివరించారు. ఈ సందర్భంగా సీఐ అబ్బయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులను కాపాడడం ప్రతీసాధారణ పౌరుడి ప్రాథమిక బాధ్యత, మానవీయ కోణం అని, ప్రమాద స్థలంలో సకాలంలో సహాయం అందించడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చుని ప్రభుత్వాలు, చట్టాలు కూడా స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ ప్రసన్న కృష్ణ, డాక్టర్ రమ్య, మెడికల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీరుకుళ్ళలో విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 17**

మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో శుక్రవారం విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో సంఘ అధ్యక్షుడిగా పొనుగోటి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా ఉప్పునూతల కోటిలింగాచారి, కోశాధికారిగా పొనుగోటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పొనుగోటి సత్యనారాయణ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా మహనీయుడు బ్రహ్మంగారి కాలజ్ఞానం గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేయడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. బ్రహ్మంగారు భవిష్యత్తు సంఘటనలను ముందుగానే ఊహించి చెప్పిన మహాయోగి అని, ఆయన చెప్పిన కాలజ్ఞానం ఇప్పటికీ ప్రజల్లో విశేష విశ్వాసాన్ని కలిగిస్తున్నదని వివరించారు. సమాజానికి నైతిక విలువలు, ధర్మబోధన, భక్తి మార్గం చూపిన గొప్ప ఋషిగా బ్రహ్మంగారిని



అభివర్ణించారు. ఇకపై గ్రామ స్థాయిలో బ్రహ్మంగారి కాలజ్ఞానం పై అవగాహన సదస్సులు, పఠన కార్యక్రమాలు, యువతకు ప్రత్యేక చర్చలు నిర్వహించి ఆయన సందేశాన్ని విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. బ్రహ్మంగారి బోధనలు సమాజంలో సత్సంకల్పం, ఐక్యత, ధార్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో గతంలో సేవలందించిన మాజీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా వినోద్ ఆచార్య, అన్నమాచారి లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలి

**ఏప్రిల్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా మొదటి నిరసన కార్యక్రమం శుక్రవారం 17 ఏప్రిల్ 26న అన్ని జిల్లాల కార్యాలయాలలో మధ్యాహ్నము 12:30 గంటల నుండి 1:30 గంటల వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం లో టీజీ జెఎసి హనుమకొండ జిల్లా చైర్మన్ ఆకుల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరి దేవదాసు మాట్లాడుతూ ఈ నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, సంఘీభావాన్ని ప్రకటించి మాట్లాడుతూ మార్చి 2024 నుండి మార్చి 26 వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే ఏక మొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్మెంట్ బకాయిలు రాక పెన్షనర్లు అప్పులు చెల్లించలేక మానసిక ఆందోళనకు గురి అయి ఆరోగ్యం క్షీ ణించి, ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 89 మంది పెన్షనర్లు చనిపోయినా ముఖ్యమంత్రి గారు ఏమాత్రం మానవత్వం లేకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం పెన్షన్లను



బాధించడమే అవుతుందని పెన్షనర్ల పట్ల ఏమాత్రం మానవత్వం లేకుండా ఉండడం సరైన విధానం కాదని ఆంధ్రప్రదేశ్లో ఏ విధంగానైతే పెన్షనర్లకు పెండింగ్ బకాయిలన్నింటిని ఏక మొత్తంలో చెల్లించారో అదే విధంగా తెలంగాణలో కూడా రిటైర్డ్ పెన్షనర్ల యొక్క రిటైర్మెంట్ బకాయిలన్నింటిని ఏక మొత్తంలో చెల్లించి రాష్ట్రంలోని 18 వేల కుటుంబాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. లింగారెడ్డి, టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్. తిరుపతి, టిజి నాయకులు జగన్మోహన్రావు, శ్రీనివాస్ కుమార్, సభ్యసంఘాల నాయకులు యం. తిరుపతిరెడ్డి, ఉప్పలయ్య, శ్రీనివాస్, పి. రాజు, రవీందర్ రాజు, టి. సీతారాం, పెన్షనర్ సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దాదాపుగా 400 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరి గా వాడాలి.

**హసన్ పర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త.**



రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రచారంలో భాగంగా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీఐ చేరాలు ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను వివరించారు. సుమారు 100 మందికి డాక్టర్ రమేష్ సహకారంతో హెల్మెట్స్ ను అందచేయటం జరిగింది. గ్రామస్తులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రమాణం చేశారు. గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. హెల్మెట్ను ధరించడం వల్ల వారి ప్రాణాలకు, బంగారు భవితకు రక్షణ కల్పించిన వారమవుతామన్నారు. మనం ధరించే హెల్మెట్ వల్ల అది మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తలకు తగిలే చిన్న గాయం కూడా ప్రాణాంతకం కావచ్చు.. ఆ ప్రమాదం నుండి మనల్ని రక్షి ంచేది ఒక్క హెల్మెట్ మాత్రమేనాని అన్నారు. మీరు వాహనంపై బయటకు వెళ్ళినప్పుడు.. ఇంటి వద్ద మీ కోసం మీ భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు ఎదురుచూస్తుంటారని మర్చిపోవదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవి గారు, గోవర్ధన్ గారు, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవినాయక్ , రిలీఫ్ హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ రమేష్ , గ్రామ పెద్దలు, యువకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వి సూర్య లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగురి రాజు**



**భీమదేవరపల్లి: ఏప్రిల్ 17 (ప్రభాత వార్త)**

పార్లమెంట్ లో కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య ఆంధ్ర, తెలంగాణ విభజన పై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను నిరసిస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, జేఏసి ప్రజా సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. తేజస్వి సూర్య లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో రహదారి పై సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కర్ణాటక ఎంపీ తెలంగాణ విభజనపై చేసిన ఆసభ్యకర వ్యాఖ్యలకు రాష్ట్ర బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని రాజకీయ పార్టీలు, జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. తరచుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయమై ప్రధాని మోడీ, బిజెపి నాయకులు పార్లమెంట్ లో అవమానకరంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 ఏళ్లుగా ఉద్యమాలు చేసి ఎన్నో బలిదానాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిజెపి నాయకులు అపహేళనగా మాట్లాడుతుండడం తెలంగాణ రాష్ట్రంపై వారికున్న చిన్న చూపును తెలియజేస్తోందన్నారు. ఈ విషయమై రాష్ట్ర బిజెపి నాయకులు స్పందించకుంటే వారిని రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగనియ్యకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగురి రాజు, జక్కుల అనిల్, శంకర్, బిఆర్ఎస్ నాయకులు మండల సురేందర్, మాడుగుల అశోక్, మార్పాటి మహేందర్ రెడ్డి, జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, సారయ్య, బేరీ యాదగిరి , దస్తరి ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల, లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం..

**కమలాపూర్: ప్రభాతవార్త**



.కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రాంగణ ంలో ఘనంగా సన్మానించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సాన్విక దేశ్మి 993 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందింది. ఉప్పల సాయిచరణ్ 956 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో గుండవు తేజస్విని 455 మార్కులు, అనుముల కార్తీక్ 441 మార్కులు, అలబోయిన అక్షి త 439 మార్కులు, ఆకుల సాహిత్య 403 మార్కులు సాధించారు. బైపిసి ప్రథమ సంవత్సరంలో మొగ్దుంపురం రమ్యశ్రీ 423 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదలను ప్రశంసించారు. తల్లిదండ్రుల సహకారం కూడా విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కమలాపూర్ లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతూ విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల విజయం కళాశాలకు గొప్ప గర్వకారణం

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

**పరకాల ఏప్రిల్ 17( ప్రభాత వార్త**

)పరకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రపలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పూర్ణ చారి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రయాణాల నిమిత్తం బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు బస్సుల కోసం వేసి చూసే సమయంలో దాహంతో ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణికుల దాహం తీర్చుకునేందుకు స్వచ్ఛమైన చల్లని త్రాగు నీటిని అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య కౌన్సిలర్లు బండి శ్రీధర్, కొయ్యడ శ్రీనివాస్, కుక్కల విజయ్, ఆకుల లావణ్య శ్రీధర్, సుధమల రమేష్, వెంకట్ రెడ్డి, జవాన్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు,



# ఆత్మకూరు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 17 ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలలో ఆత్మకూరు గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు పేరు తెచ్చారు. ఈ విజయానికి ప్రిన్సిపాల్ డి. కవిత నాయకత్వం, పర్యవేక్షణతో పాటు అధ్యాపకుల కృషి కారణమని తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రుల సమక్షంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. ఈ సంవత్సరం ముఖ్యంగా మొదటి సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఎంపీసీ విభాగంలో పప్పుల సత్య సిద్ధార్థ (439), బుసా సహస్ర (431), హుసేనపల్లి అర్జున్ (416), సంబారి జ్యోత్స్న (407), తోట యశ్వంత్ (406) మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో తాళ్ళ సాయి చరణ్ (432), బయ్పీసీ విభాగంలో పరికిరాల సాయిప్రియా (405) మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి. రమాదేవి, ఎం.డి. జానీ పాషా, పి. కనకయ్య, బి. దిలీప్ కుమార్, వి. కరుణాకర్ రెడ్డి, బి. విజయమోహన్, బి. ఐలయ్య, జి. శ్రీనివాస్, జి. రాంప్రసాద్, బి. మల్లికార్జున్, జి. మల్లయ్య, బి. రాజకుమార్ పాల్గొన్నారు. నాన్టీచింగ్ సిబ్బంది శ్రీకాంత్, శివప్రసాద్, అనిల్, షమీమ్ మరియు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. కళాశాలలో ఉన్న మంచి విద్యా వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, అధ్యాపకుల కృషితో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ కళాశాలలో చేరి

## రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని (టీజీఈ జేఏసి) డిమాండ్

దామెర ఏప్రిల్ 17, ప్రభాతవార్త




శుక్రవారం దామెర మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నటువంటి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టిజి ఈ జెఏసి డిమాండ్ చేసింది, దామెర తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఉద్యోగులకు సంబంధించినటువంటి పిఆర్సిలు, హెల్త్ కార్డులు, డిఏ పెంపు వెంటనే విడుదల చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జూన్ రెండో తారీకు కల్లా పి.ఆర్.సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైరైన ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలు తీర్చాలని కోరారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్ లో ఉన్నటువంటి డిఏలు ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, సంపత్ రావు ఉద్యోగ సంఘ ప్రతినిధులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## ప్రాణం విలువ గోల్డెన్ అవర్

దామెర ఏప్రిల్ 17, ప్రభాతవా.ర్త.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వారం రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ రోజు గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రెనింగ్ కార్యక్రమం లో భాగంగా దామెర ఎస్సై కొంక అశోక్ దామెర బస్టాండ్ వద్ద దామెర 108 అంబులెన్స్ సిబ్బందితో కలిసి ఎవరికైనా యాక్సిడెంట్ అయితే వెంటనే స్పందించి ఎలా ప్రథమ చికిత్స చేయాలో హాస్పిటల్ కు తరలించే ఆ క్షణం ఎంత విలువైనదో సినీ తరహా యాక్సిడెంట్ సీన్ క్రియేట్ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. తోటి వాహనదారులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా స్పందించాలో వివరించారు. మనిషి ప్రాణం విలువ ఈ గోల్డెన్ అవరే అని ఎస్సై కొంక అశోక్ క్షుణ్ణంగా వివరించారు. అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రమాదాల నివారణ పై అవగాహన పెంపొందించుకోవాలని దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపినారు.

## గోల్డెన్ అవర్ ప్రాధాన్యతపై అవగాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

ధర్మసాగర్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త )

:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో, ఏప్రిల్ 13 నుంచి 18 వరకు జరుగుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం



ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను గోల్డెన్ అవర్గా పరిగణిస్తూ, ఆ సమయంలో తక్షణ వైద్యం అందితే ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అలాగే సి.పి.ఆర్ ( సిపిఆర్ ) విధానంపై 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాక్టికల్గాఅవ గాహనకల్పించారు. అనంతరం, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో ఆటో డ్రైవర్లు, బస్ డ్రైవర్లు మరియు ఇతర వాహన చోదకులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం ముఖ్య లక్ష్యమని అధికారులు తెలిపారు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.

త్రిపురారం, ఏప్రిల్ 17. ప్రభాతవార్త:.

మండల కేంద్రంలోని స్థానిక రైస్ మిల్లు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన బైరం పెద్ద బిక్షం (67) నల్లగొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. గుర్తు తెలియని వాహనం మిర్యాలగూడ నుండి త్రిపురారంకు భైరంపెద బిక్షం, లక్ష్మమ్మ, పగడాల ప్రకాష్ వస్తుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి న ఘటనలో మృతుడి భార్య లక్ష్మమ్మ, పగడాల ప్రకాష్ కు తీవ్ర గాయాలు కాగా 108 లో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించటంతో మెరుగైన చికిత్స నిమిత్తం నల్గొండ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బిక్షం మృతి చెందినట్లు తెలిపారు. మిగిలిన క్షతగాత్రులు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు తక్షణమే రద్దు చేయాలి

ఏఐసిటియు రాష్ట్ర కమిటీ డిమాండ్

ఏప్రిల్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ యజమానులకు, పెట్టుబడుదారులకు అధికార శక్తులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, కార్మిక హక్కులకు భంగం కలిగి నాలుగు కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఏఐసిటియు రాష్ట్రకమిటీ సమావేశం వరంగల్ జిల్లా ఓంకార్ భవన్ నర్ర ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిం దని, 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తోందన్నారు. సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నది, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కష్టతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలోకి తొక్కి కార్మికులుగా గుర్తించకుండా వెట్టి చాకిరి చేసే ప్రయత్నం సాగింది. నాలుగు లేబర్ కోడులను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరం ఉందన్నా రు. ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంరద్దు చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొస్తూ ఉపాధి హామీ నీరు గార్చే విధంగా ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తుంటే గ్రామీణ పేదల కడుపు కొట్టే చట్టాలు ముందుకు రానున్నాయి. కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ 2026 మే న కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గంలో ప్రచారాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ సి టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు నుంచ జగదీశ్వర్, ఎం ఎస్ రావు, కంచ వెంకన్న, మంద భద్రయ్య, కూతురు ఇంద్రారెడ్డి, ముక్కెర రామస్వామి బి యాదగిరి ఎస్ లక్ష్మణ్ ఎండి మా అశోక్ ఎస్ భాస్కర్ లతోపాటు ఎం సి పి ఐ ( యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డితెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్

బొమ్మలరామారం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

:రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి అవి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టి జి ఆర్ ఎస్ ఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండం వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదని ఆయన అన్నారు.ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోనే పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్డాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఒలకు, తహసీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ టీజీఈ జేఏసీ ప్రధాన డిమాండ్లు అయినటువంటిజూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలని రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలని సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు




చేపట్టాలని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరారు. త్వరలోనే డిమాండ్లన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో: జిల్లా టిజిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సునీల్ కుమార్. టీజీ ఆర్ఎస్ఏ జిపియో నాయకులు డి నరేష్ నాయక్. మరియు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

## హైవే నిర్మాణ పనులపై మంత్రి సమాధానం ఇవ్వాలి

నల్గొండ టౌన్ ఏప్రిల్ 17, ప్రభాత వార్త

:నల్గొండ జిల్లాలో అందులోనూ స్వయంగా రోడ్లు, భవనాలు శాఖా మాత్యులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కళ్లముందే జాతీయ రహదారుల నిర్మాణంలో భారీ అవినీతి జరుగుతోందని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యత లేని మట్టితో రోడ్లు నిర్మిస్తున్నారని ఆయన చేసిన ఫిర్యాదుతో నేషనల్ హైవే అథారిటీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీర్ (దిని) ధర్మారెడ్డి, రీజనల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ నేతృత్వంలోని బృందం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పలు నమూనాలను సేకరించింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ చుట్టుపక్కల ఉన్న చెరువుల నుంచి నాణ్యత లేని మట్టిని తీసుకొచ్చి హైవే పనులకు వాడుతున్నారని, దీనివల్ల రోడ్డు త్వరగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆరోపించారు. రాష్ట్రానికే ఆర్!!బీ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి సొంత జిల్లాలో ఇంత అడ్డగోలుగా నిర్మాణాలు సాగడం సిగ్గుచేటని ఆయన కనుసన్నల్లోనే ఈ అవినీతి జరుగుతోందా? అని ప్రశ్నించారు. సొంత గడ్డపైనే ఇంత అవినీతిని ప్రోత్సహిస్తుంటే, ఇక పొరుగు జిల్లాల్లో పనుల నాణ్యత ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవచ్చని ఎద్దేవా చేశారు. అధికారుల పర్యవేక్షణ బీజేపీ నేతల ఆందోళనతో కదిలిన నేషనల్ హైవే అధికారులు, పనుల్లో లోపాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. సేకరించిన శాంపిల్స్ ను ల్యాబ్కు పంపిస్తామని, త్వరలోనే పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని సీఈ ధర్మారెడ్డి వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్న పనుల్లో ఇలాంటి అవినీతి వెలుగు చూడటం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతోంది. దీనిపై మంత్రి సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి హెచ్చరించారు

